గుణము పొదుపు
లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు తీపు ఉమ్మ
సంజీగూడు పండ్రపొడి
సమస్త మైన ఆయుర్వేద ఔషధములు
అల్‌మంట్రెక్ నరముల బలవృద్ధి టానిక్
ఓజోలూనా ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్యాంగామలక తైలము
సోల్ సంస్థ: యునైటెడ్ కెమికల్స్ మదరాసు, హైదరాబాద్, విజయవాడ, బరంపురము.

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704723

సంపుటి 25 సంచిక 240 | విజయవాడ 17—12—75 బుధవారం | 6 పేజీలు 25 పైసలు

మీకో పుస్తకం ఉచితం!

ముచ్చటైన మూడు రంగుల ముఖచిత్రంతో అందంగా ముద్రించబడిన "జీవమార్గం" అనే పుస్తకం మీరు ఉచితంగా కావాలనుకొంటే మీ చిరునామా మాకు తెల్పండి పోస్టు ఖర్చులు మేమే భరించి మీకా అందమైన పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము
ఫార్ కార్నర్స్, పోస్టు బాక్స్ 315
విజయవాడ 2 -Far Corners

ఇదీలోకం

లంచం యివ్వడానికి సిద్ధంగా వున్నారనుకో. కానీ అతను నిఘాశాఖవాడు కాదని యెలా?

సంక్షిప్తవార్తలు

రోల్స్‌రాయిస్‌తో చైనా ఒప్పందం

పెకింగ్, డిసెంబరు 16

జెట్ విమానాల ఇంజన్లకై రోల్స్‌రాయిస్ కంపెనీ (బ్రిటన్)తో చైనా విన్న 16 కోట్ల డాలర్ల ఒప్పందం చేసుకుంది

ఈ మేరకు ముందుగా ఇంజన్లను బ్రిటిష్ కంపెనీ సరఫరా చేస్తుంది తర్వాత అవి చైనాలో ఉత్పత్తిచేసేందుకు పొయం యిస్తుంది

* * *

అమృతసర్‌డామ్: గత 12 మాక్సు రాత్రులుగా ప్రయాణికులతో వచ్చే ఒక రైలును నిలిపివేసిన అరుగురు దక్షిణ మోలుకో ఛాందసవాదులు విన్న 23 మంది నిర్బంధితులను విడుదల చేసి దేశ పోలీసులకు లొంగిపోయారు అయితే రాజధాని అమ్‌స్టర్‌డామ్‌కు ఇండోనేషియా కాన్సులేట్‌లో 25 మందిని నిర్బంధించిన ఛాందసవాదులు మాత్రం ఎవ్వరినీ వదిలే మాటలు కనిపించడంలేదు

* * *

పెర్‌ఆలీవ్: మధ్యధరా సముద్రంలో తన నౌకమీద ఇండియా ప్రయాణాలు సాగించే ఆలీ‌ఖాన్ ఎక్సిలూనియాలో కాంతికై కన్నబిడుచుండి 100 మందల విరాహోదీక్ష ప్రారంభించారు.

* * *

వాషింగ్టన్: అదుపుమైన ఎఫ్-15 పైలట్ విమానాలను ఇజ్రాయిలీకి అతి త్వరలో పంపే కార్యక్రమాన్ని అమెరికా రక్షణ శాఖ అధికారులు ఎదురిలిస్తున్నారు.

* * *

బహారిన్: మనిషి సగరాలికి కొద్ది దూరంలోని మైనా ఉన్నంలో ఒక గిడారంలో ఉగ్రవాదం అగ్ని ప్రమాదం వల్ల 138 మందిముస్లిం తీర్థయాత్రికులు మరణించారు 151 మంది గాయపడ్డారు

* * *

లిస్బన్ పోర్చుగీస్ రాజధాని ఈశాన్యంగా 400 కిలోమీటర్ల దూరాన చిన్న పట్టణపు పొగమంచు మధ్య గత రాత్రి రెండు రైళ్ళు ఢీకొనడంతో నలుగురు మరణించారు 60 మంది గాయపడ్డారు

* * *

కొలంబో: శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే వచ్చేనెల ఇర్మా థాయ్‌లాండ్ ఇండోనేషియా, మలేషియా పరిస్థితులపై పర్యటిస్తారు. ఈ దేశాలలో ఆమె ఇంతవరకు అధికార పర్యటన జరపలేదు

నైరోబీ: కీన్యాదేశపు రాజధానికి శనివారం వచ్చిన ఆంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా విన్న దక్షిణాఫ్రికా రోడీషియా, అంగోలా సమస్యలపై అధ్యక్షుడు జమో కెన్యట్టాతో వివరంగా చర్చించారు

పూర్తిస్థాయి యూనివర్శిటీలుగా గుంటూరు, వరంగల్ పి. జి. కేంద్రాలు

యు.జి.సికి రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబర్ 16

గుంటూరు వరంగల్ పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్లను 1976 జూన్ నుండి పూర్తిస్థాయి పట్టా విద్యాలయాలుగా తెరవెందుకు అనుమతి యివ్వవలసిందిగా యు.జి.సికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

గుంటూరు పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాన్ని పూర్తి యూనివర్శిటీగా అభివృద్ధిపరిచే విషయమై అధ్యయనం చేసేందుకు నియమించబడిన విద్యా నిపుణుల కమిటీ నేడు హైదరాబాదులో సమావేశమై చర్చించిన అనంతరం ముఖ్యమంత్రిని కలుసుకున్నారు ఆ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని వారికి తెలియచేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

కమిటీ సభ్యులు ముఖ్యమంత్రిని కలుసుకొని వెళ్ళిన వెంటనే విలేకరులు ముఖ్యమంత్రిని కలుసుకోగా ఆయన పై విషయం చెప్పారు.

1976 జూన్‌కల్లా గుంటూరు కేంద్రాన్ని

(మిగతా 3 వ పేజీలో)

జనవరి 21 న ఉభయ శాసనసభల సమావేశాలు

హైదరాబాదు, డిసెంబరు 16

జనవరి 21 వ తేదీన ప్రారంభమయ్యే ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉభయ సభల్లో గవర్నర్ శ్రీ యస్. ఓబులరెడ్డి ప్రసంగిస్తారు

ఈ బడ్జెట్ సమావేశం మార్చి 31 వ తేదీ వరకు కొనసాగే అవకాశం వున్నదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలిపారు.

ఇటీవల కాలంలో జారీచేసిన 20 అర్డినెన్సులు స్థానే బిల్లులతోపాటు, ఇతర కార్యక్రమాలు ఉభయ సభలు పూర్తి చేయవలసి వుంటుంది ఈ సమావేశాలలో పంచాయతీరాజ్ సవరణబిల్లు, సమగ్ర విద్యా బిల్లులు ప్రవేశపెట్టబడవచ్చును.

గోదావరి జిలాలపై జరిగే తుది సమావేశంలో పాల్గొనేందుకుగాను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు యీ నెల 18 న ఢిల్లీ వెళుతున్నారు

ఢిల్లీలోవున్న కాలంలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుంటారని శ్రీ వెంగళరావు తెలిపారు

667 మందికి సంచార కోర్టుల శిక్షలు

హైదరాబాద్, డిసెంబరు 16

హైదరాబాద్, సికింద్రాబాదులలో సంచార కోర్టులు నవంబరు 10-2 తేదీలలో పెద్ద యెత్తున దాడులు జరిపి టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్న 667 మందికి శిక్షలు విధించారు.

సంచార కోర్టులో ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు 22 810 మందికి శిక్షించారు.

నాలుగింతలైన ప్రపంచ బ్యాంకు సాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 15

1975 నుండి 1979 వరకు ప్రపంచ బ్యాంకు ఇచ్చే రుణాల కార్యక్రమంలో 200 గ్రామీణాభివృద్ధి పథకాలున్నాయి వీటివల్ల 10 కోట్ల మంది ప్రజల జీవన ప్రమాణాలు, ఉత్పాదకశక్తి పెరుగుతాయని బ్యాంకు పురోగతి నివేదిక తెలిపింది.

1978 నుండి పేద దేశాల గ్రామీణ ప్రాంతాలకు ఈ బ్యాంకు యిచ్చిన రుణం 4 రెట్లు పెరిగిందని దీనిలో 80 శాతం ప్రయోజనం పల్లెలకు అందిందనీ బ్యాంకు అధ్యక్షులు మెక్‌నమారా ఇచ్చిన నివేదిక పేర్కొంది.

మతిమరుపు: లాభనష్టాలు

మగ్దిక్షా న్యూస్, డిసెంబరు 6

ఎంత బంధి బ్రోతైతే మాత్రం మతిమరుపు తక్కువదా!

రేమండ్ బర్లేస్ అనే బందిపోటు దొంగ తన్న ఒక బ్యాంకు కిస్టర్ చూపించి ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను ఒక కిడ్నిమర్‌ను బెదిరించి క్యాష్ కౌంటర్నుండి 3 వేల రూపాయలు పిలువబడే 20 వేల ప్రాంకులు దోచాడు

ఒక నంచి టిప్పర్ తెరిచి డబ్బు అందులో పెట్టాడు. మళ్ళీమరుపున డబ్బులోపాటు పిస్టల్‌గూడా అందులో వుంచి గట్టిగా బిగించాడు. ఇంకేముంది నిరాయుధుడైన ఆదొంగను బ్యాంక్ మేనేజరు మరో కస్టమరీ పట్టుకొని చేతులు, కాళ్ళు కట్టి పడేశాడు. తరువాత పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

పైగా ఈ దొంగ డిసెంబరు 3 న మరో బ్యాంక్‌లో 3వ వేల ఫ్రాంకులు దోచాడ్ట.

పొగత్రాగడం మెదడుకు ప్రమాదం

బొంబాయి, డిసెంబరు 16

ప్రస్తుతం మానవాళిని పీడిస్తున్న అలవాట్లలో ప్రమాదకరమైనది పొగత్రాగడం అని ప్రముఖ జర్మన్ శాస్త్రవేత్త డా॥ క్లాస్ కాపెన్ హెచ్చరించారు

ఒక వ్యక్తి పొగను పీల్చగానే దాని ప్రభావం నరాలమీద పడుతుంది. ఆ తరువాత ఆ వ్యక్తి మెదడుకు హాని చేస్తుంది

పొగ తాగే వ్యక్తుల రక్తం చెడిపోతుంది. చివరకు మెదడును కూడా అది నాశనం చేస్తుందని ఆయన తెలిపారు.

గతవారం నగరంలో ఆయన చేసిన ఉపన్యాసాల్లో పై విషయం తెలియచేశారు.

98923 ఎకరాల ప్రభుత్వభూమి పంపిణీ

పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా 46811 కుటుంబాలకు ఇళ్ళ స్థలాల పట్టాలు

హైదరాబాద్, డిసెంబర్ 16

పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా నవంబరు 1 నుండి 19 వ తేదీ వరకు జరిగిన ముమ్మర కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 48912 మంది భూమిలేని పేదలకు 98924 ఎకరాల ప్రభుత్వభూమి పంపిణీ చేయబడింది బలహీన వర్గాలకు చెందిన 46811 కుటుంబాలవారికి 1192 ఎకరాల భూమికి ఇళ్ళస్థలాల పట్టాలు ఇవ్వబడ్డాయి.

రాష్ట్రంలోని మొత్తం 6005 పంచాయతీలకుగాను 14864 పంచాయతీలలో పథకాలు జరిగాయి. అధ్యవసరం పరిస్థితి విధింపుకు దారితీసిన పరిస్థితిని, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రాధాన్యతగురించి ఈ సభలలో వివరించబడింది. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు పూర్తి సహకారాన్ని యివ్వాలని ఈ సభలలో ప్రతిన తీసుకోబడింది.

ఈ 19 రోజులలో రు. 760 9 లక్షల విలువగల 12449 కార్యక్రమాలు పూర్తి చేయబడ్డాయి రు 8 78 లక్షల వ్యయంతో 1094 పంచాయతీ గృహాలు నిర్మించబడ్డాయి రు. 2 01 లక్షల వ్యయంతో 24 కమ్యూనిటీ హాళ్ళు పూర్తి చేయబడ్డాయి. రు. 9 75 లక్షల వ్యయంతో 29 హాస్టల్ భవనాల నిర్మాణం పూర్తి చేయబడింది. రు 3 11 లక్షల వ్యయంతో 303 హరిజన వాడలకు విద్యుత్ విధి దీపాలు బొగర్యం కల్పించబడింది. రు 175.5 లక్షల వ్యయంతో 3873 కమ్యూనికేషన్ కార్యక్రమాలు పూర్తిచేయబడ్డాయి. రు. 52 24 లక్షలు వ్యయమయ్యే 1371 గ్రామీణ నీటి సరఫరా పథకాలు చేపట్టబడ్డాయి

రు. 0 03 లక్షల వ్యయంతో 205 రక్షిత నీటి సరఫరా పథకాలు పూర్తి చేయబడ్డాయి రు 263 63 లక్షల వ్యయంతో 1574 మైనర్ ఇరిగేషన్ పథకాలు పూర్తి చేయబడినవి. రు 16 33 లక్షల వ్యయంతో 1473 ఆరోగ్యపారిశుధ్యకార్యక్రమాలు పూర్తి చేయబడినవి. రు 2.26 లక్షల వ్యయమయే మ్యూజికాలజీ పంచేమపథకాలు చేపట్టబడినవి రు 1 2 లక్షల వ్యయంతో 7 బస్‌స్టాండ్‌ల నిర్మాణం పూర్తి చేయబడ్డాయి. రు. 2 12 లక్షల వ్యయంతో 7 మార్కెట్‌ల నిర్మాణం పూర్తిచేయబడింది రు. 1 95 లక్షల వ్యయంతో 122 మంచినీటిబావుల త్రవ్వకం పూర్తిచేయబడింది.

రు 4 8 లక్షల విలువగల శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించబడినవి. రు. 5.41 లక్షలవ్యయంతో 26 పైద్య, ఎక్సు సంబంధిత పథకాలు పూర్తి చేయబడ్డాయి.

ఈ 19 రోజులలో రు. 26 93 లక్షల విలువగల ఇతర కార్యక్రమాలు పూర్తి చేయబడ్డాయి.

పదానికో రూపాయి

హైదరాబాద్, డిసెంబర్ 16

విజయమైన ప్రజాభాష. మాండలికపదాలను చేర్చడంవలన ఒక్కొక్క పదానికి ఒక రూపాయి చొప్పున బహుమతి యిస్తామని ప్రకటిస్తే కావలసినన్ని పదాలు లభిస్తాయని అధికారభాష కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు సూచించారు. తెలుగుఅకాడమీపర్క్ షాపువారంతోత్సవసభలో ఆయన ప్రసంగిస్తూ చేయండి అంటే భాష గొప్పదనం అనుకుండలనిదేనని ఇందులో ఎవరూ తమ మాండలిక భాషే గొప్పదన్న అహంభావం పెంచుకోవలసిరాదని శ్రీ వావిలాల అన్నారు.

ప్రజలలో నజీవంగా వున్నమాండలిక పదాలనుసేకరించి వాటిని ఎదుకోలాలుగా ప్రచురించాలని ఆయన తెలుగు అకాడమీకి సూచించారు.



ఉక్కుపరిశ్రమ విస్తరణకు బృహత్ పథకం రూపకల్పన

శ్రీ చంద్రజిత్ యాదవ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 16

భవిష్యత్తులో దేశ ఉక్కు పరిశ్రమను విస్తృత పరచటానికి పథకంరచించి భారత ఉక్కుసంస్థ 25 సంవత్సరాల సమూల పథకాన్ని రూపొందిస్తున్నది

వచ్చే సంవత్సర ప్రారంభంనాటికి యీ పథకాన్ని రూపొందించటం పూర్తికాగలదని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ తెలియజేశారు.

భారత స్టీల్ వర్కర్స్ అసోసియేషన్ 5 వ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ ఆయన పై విషయం తెలియజేశారు.

ఉక్కు పరిశ్రమ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నది. సమగ్ర ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తిరేటు ప్రమాణాలు ప్రోత్సాహకరంగా వున్నాయి. వీటిలో ఉత్పత్తికి పనిచేస్తున్న పామర్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి జరుగుతున్నదని ఆయన తెలిపారు.

మినీ ఉక్కు ఫ్యాక్టరీలు

మినీ ఉక్కు ఫ్యాక్టరీల పాత్రను ప్రస్తావిస్తూ, దేశంలో ఉక్కువినియోగాన్ని త్వరితగతిన అభివృద్ధి పరచటంలో ఇవి ప్రముఖ పాత్ర కర్వహించవలసిన విషయం ప్రభుత్వానికి తెలుసునని ఆయనన్నారు.

అసోసియేషన్ అధ్యక్షులు వివరించినట్లుగా దేశంలోని మినీ ఉక్కు ఫ్యాక్టరీలు దుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ ఇవి ఎదుర్కొంటున్న కష్టిష్ట సమస్యలను పరిశీలించి అవి లాభదాయకంగా పని చేసేట్లు చూసేందుకవసరమైన పరిష్కారాలను సూచించేందుకు ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ టెక్నికల్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, దస్తూర్ అండ్ కంపెనీలను సంప్రదించి నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ యాదవ్ తెలియచేశారు.

ఈ ఫ్యాక్టరీల మైల్డ్ స్టీలుస్థానే అల్లాయ్ స్పెషల్ స్టీలును ఉత్పత్తి చేసేట్లు చూడటంలో వాటికి సహాయపడేందుకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను వాటిగూ మాసాలలోపుగా సలహాదారులు సూచిస్తారని అయన చెప్పారు.

టెక్నాలజికల్ యూనివర్శిటీ స్నాతకోత్సవం ఈనెల 12 న

హైదరాబాద్, డిసెంబరు 16

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్శిటీ రెండవ స్నాతకోత్సవం జనవరి 12 వ తేదీన జరుగుతుంది

మానవ ఖనిజవాయువుల కమిషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. ప్రసాద్ స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారు

కేంద్ర మానవ మంత్రి శ్రీ కె. ఎల్. రావు విశ్వవిద్యాలయ చైర్మన్ శ్రీ నార్ల తాతారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్, మానవ ఖనిజవాయువుల కమిషన్ చైర్మన్ శ్రీ ఎస్ బి. ప్రసాద్‌లకు గౌరవ డాక్టరేట్ పట్టాలు ప్రదానంచేస్తారు.

ప్రచురణల సంఖ్య తగ్గుదల

కలకత్తా, డిసెంబరు 14

ఈ ఏడాది భారతదేశంలో పుస్తకాల ప్రచురణ సంఖ్య బాగా తగ్గిపోయింది.

1974-75లో 16 182 పుస్తకాలు అచ్చు కాగా అంతకుముందు సంవత్సరం 17600 పుస్తకాలు అచ్చయ్యాయని నేషనల్ లైబ్రరీ వర్గాలు వెల్లడి చాయి.

కాగితం సంక్షోభంవల్ల పుస్తకాల ప్రచురణ తగ్గిపోయినట్లు నిపుణులు భావిస్తున్నారు.

కాల్పుల్లో స్మగ్లర్ మృతి

అమృత్‌సరు, డిసెంబర్ 16

గతరాత్రి వాగా చెక్‌పోస్టు ప్రాంతంలో సరిహద్దు భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో ఒక స్మగ్లర్ మరణించాడు.

భద్రతా దళాల స్మగ్లర్ల మధ్య జరిగిన కాల్పులు జరిగాయని పోలీసులు తెలిపారు.

ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ విజయం

పెర్త్, డిసెంబరు 16

ఆస్ట్రేలియా, వెస్టిండీస్ ఆట మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు పోటీలో వెస్టిండీస్ ఇన్నింగ్స్ 87 పరుగుల అధిక్యతతో విజయాన్ని సాధించింది

వెస్టిండీస్ ఫాస్టు బౌలర్ అండీ రాబర్ట్స్ బ్రహ్మాండంగా బౌలు చేసి 64 పరుగులకి ఏడు వికెట్లు తీసుకోవటంద్వారా విజయానికి దోహదం చేసింది. మీడియం పేసు బౌలర్ బ్రెన్నార్డు జూలియస్ 32 పరుగులకు మూడు వికెట్లు సాధించి రాబర్ట్స్‌కు సహాయకారిగా వ్యవహరించారు.

నిన్న ఆట మూసే సమయానికి ఆలుగు వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసిన ఆస్ట్రేలియా మా రోజు ఆట ప్రారంభించిన అరగంట తర్వాత వరుసగా మిగిలిన ఆరు వికెట్లు కేవలం 45 పరుగులకే ఎడిపోయాయి

మొదట టెస్టులో ఆస్ట్రేలియా 8 వికెట్ల అధిక్యతతో విజయాన్ని సాధించింది. ఇన్నింగ్స్ తేడాతో ఆస్ట్రేలియా ఓడిపోవటం 36 టెస్టుల తర్వాత ఇదే మొదటిసారి.

మూడవ టెస్టు డిసెంబరు 26 న మెల్‌బోర్నులో జరుగుతుంది.

దక్షిణ మండలం విజయం

బెంగుళూరు డిసెంబర్ 16

ఇక్కడి జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమిఫైనల్స్‌లో మధ్యమండలంపై దక్షిణ మండలం తొమ్మిది వికెట్ల అధిక్యతతో విజయాన్ని సాధించి ఫైనల్స్‌కు చేరుకున్నది

పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయిలో తెలుగులో బోధన

—ప్రభుత్వ పరిశీలన

హైదరాబాద్, డిసెంబరు 16

పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో దశలవారీగా తెలుగును బోధనాభాషగా ప్రవేశపెట్టే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ విషయాన్ని నేడిక్కడ తెలుగు అకాడెమీ ఏర్పాటు చేయబడిన భాషాయేతర విద్యార్థులను వివిధ స్థాయిలో తెలుగులో బోధించే సిబ్బంది పద్ధతిపైకు ప్రారంభోత్సవం చేస్తూ విద్యాశాఖామంత్రి శ్రీయం వి. కృష్ణారావు వెల్లడించారు.

పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో పొలిటికల్ సైన్సు, చరిత్ర సబ్జెక్టుల్లో తెలుగును మొదట బోధనా భాషగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తలపెట్టిందని, ప్రస్తుతం డిగ్రీ స్థాయివరకు తెలుగు బోధనా భాషగా వుందని అయన తెలిపారు.

ఈ సంవత్సరం వివిధ కోర్సులకు జరిపిన ప్రవేశ పోటీల్లో తెలుగు బోధనా భాషగల విద్యార్థులు బాగా వ్రాశారని, వారు మాతృభాషలో వాక్యాంశాలను చక్కగా అర్థం చేసుకోగలిగారని, తెలుగులో విద్యా బోధనకు ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని, అయితే ఇంగ్లీషు కావాలని కోరుకొనేవారికి ఇంగ్లీషు బోధనా భాషగా తరగతులు కొనసాగించబడతాయని తెల్పారు.

అంతకుముందు అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ తెలుగు బోధనాభాషగా చేసే విషయంలో ప్రభుత్వానికిప్పట్టికైన విధానం లేకుండా వుందని అన్నారు

సభకు అధ్యక్షత వహించిన విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి ఎస్ శాస్త్రి మాట్లాడుతూ తెలుగును మాతృభాషగా మార్చటంలో ఎదురయ్యే మానసిక అవరోధాలను అధిగమించాల్సిన అవసరమున్నదని అన్నారు,

తెలుగు అకాడెమి రైరెక్టర్ శ్రీ ఎస్. వెంకటస్వామి అధ్యక్షం చేస్తారు.

బస్సుచెట్టునుఢీకొని 12 మంది మృతి

ఇకరాచి, డిసెంబరు 15

లార్కనాలో ఒకమినీబస్సు చెట్టుకుగుద్దుకొనడంచేత నిన్న 12 మంది వ్యక్తులు మృతిచెందారు మరో 11మంది గాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్

బెల్లం-చెఱకు ఉత్పత్తిదారుల మహాసభ

22-12-75 సోమవారం

మంగళగిరి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఆవరణలో, మంగళగిరి — గుంటూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్‌లో 3 లక్షల 79 వేల యకరముల చెఱకు నాటి 116 లక్షల టన్నుల చెఱకు తయారుచేసి 20 పంచదార ఫ్యాక్టరీలకు 35 లక్షల టన్నుల చెఱకును, 120 ఖండసారి ఫ్యాక్టరీలకు 8 లక్షల టన్నుల చెఱకును, బెల్లం తయారీకి 60 లక్షల టన్నుల చెరకును వినియోగించగా మిగిలిన 10 లక్షల టన్నుల చెరకును విత్తనములకు తదితర ఉపయోగములకు రైతాంగము అందించుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ రైతాంగము ఉత్పత్తి చేయుచున్న చెఱకు పంట ఫలితముగా ప్రభుత్వమువారికి 1974-75 సం॥ లోనే ఎక్సైజు డ్యూటీ క్రింద 3 కోట్ల రూపాయలు లభించినవి.

నిత్యము ప్రజలందరకూ కావలసిన పంచదార, బెల్లము తయారు చేయుచున్న రైతాంగము పంచదార మిల్లుల యజమానులు, బెల్లం గుత్త వ్యాపారస్తుల దోపిడీకి గురికావటమే గాక, ప్రభుత్వంవారు విధించిన వాణిజ్య పంట పన్ను, బెల్లము ఉత్పత్తిదారు (రైతు) మొదటి అమ్మకం దారు క్రింద పరిగణింపబడి నూటికి రు. 6/- లు అమ్మకం పన్ను చెల్లించుటతో చెఱకు ఉత్పత్తిదారుల సమస్యలు జటిలముగా తయారయినవి.

బెల్లము - చెఱకు ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారము కొరకు విడివిడిగా, గ్రూపులుగా ఎన్నో ప్రయత్నములు జరిపియుంటిమి. ప్రభుత్వమువారికి సమగ్ర దృక్పథము కల్గించుటకుగాను రాష్ట్ర వ్యాపితముగా బెల్లము - చెరకు ఉత్పత్తిదారులను సమీకరించి 22—12—75 న మంగళగిరిలోని కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఆవరణలో పగలు గం. 12 నుండి మహాసభ జరుపుకొనుటకు నిర్ణయించటమైనది. ఈ మహాసభలో పాల్గొనుటకు ఈ క్రింది పెద్దలు ఆమోదించియున్నారు.

గౌ॥ శ్రీ పిడతల రంగారెడ్డి, (ఆర్థిక శాఖామాత్యులు)
గౌ॥ శ్రీ జె. చొక్కారావు (వ్యవసాయ శాఖామాత్యులు)
గౌ॥ శ్రీ చనుమోలు వెంకటరావు (రహదారుల శాఖామాత్యులు)
శ్రీ వై. వి. కృష్ణారావు M.L.C (అధ్యక్షులు. రాష్ట్ర రైతు సంఘం)
శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ M.L.A (శాసనసభ ప్రతిపక్ష నాయకులు)
శ్రీ కాసు వెంగళరెడ్డి (వైస్మన్, జిల్లా పరిషత్, గుంటూరు)
శ్రీ యడ్లపాటి వెంకటరావు M.L.A. (గుంటూరు జిల్లా)
శ్రీ సి. రాజగోపాలనాయుడు M.L.C. (చిత్తూరు జిల్లా)
శ్రీ యం. రామగోపాలరెడ్డి M.P (నిజామాబాదు జిల్లా)
శ్రీ పంకా సత్యనారాయణ M.L.A. (ప॥ గో॥ జిల్లా)
శ్రీ మందపాటి నాగిరెడ్డి M.L.A. (గుంటూరు జిల్లా)
శ్రీ పెంటకోట వెంకటరమణ M.L.A (విశాఖ జిల్లా)
శ్రీ కోడుగంటి గోవిందరావు (విశాఖపట్టణం)

వీరుగాక ఇంకా అనేకమంది పెద్దలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతోద్యోగులను, చెరకుపంట శాస్త్రజ్ఞులను ఆహ్వానించాము. ఈ మహాసభకు రాష్ట్రములోని బెల్లం - చెరకు ఉత్పత్తిదారు లందరూ హాజరై మహాసభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

అభివందనములతో
ఆహ్వాన సంఘం
ఆంధ్రప్రదేశ్ బెల్లం-చెరకు ఉత్పత్తిదారుల మహాసభ
మంగళగిరి - గుంటూరు జిల్లా
ఫోను నెం. 82-293

శృంగవరపుకోటతాలూకాలో అపారమైనబాక్సైట్ నిదులు

హైదరాబాద్, డిసెంబరు 16

విశాఖపట్నంజిల్లా శృంగవరపుకోట తాలూకా రక్కా డ ప్రాంతంలో అపారమైన బాక్సైట్ నిదులు బయట పడ్డాయి

1975 - 76 సీజన్‌లో గనులు, భూగర్భ పరిశోధనశాఖ జరుపుతున్న అన్వేషణలో ఈ నిదులు బయటపడ్డాయి.

ఈ శాఖ రామచంద్రపురం గిరిజన ప్రాంతంలో గ్రాఫైట్ కొరకు, అద్దకీగల ప్రాంతంలో ముడి ఇనుము కొరకు, పశ్చిమ గోదావరిజిల్లా తణుకు సమీపాన కొరోమైట్ కొరకు అన్వేషణ జరుపుతున్నది

శ్రీకాకుళంజిల్లాలో మాంగనీసు లభించే ప్రాంతంలో అన్వేషణ ప్రారంభమైందని అధికార రీత్యా వెల్లడైంది.

వివిధరంగాల్లో సహకారానికి అవకాశం : భారత్-ఫ్రాన్స్ మంత్రుల చర్చల్లో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ఉభయదేశాల మధ్య వివిధ రంగాలలో సహకార విస్తృతికి అవకాశాలు వున్నట్లు నేడిక్కడ కొనసాగుతున్న భారత్-ఫ్రాన్స్ మంత్రవర్గ స్థాయి చర్చల్లో వెల్లడయింది ఫ్రాన్స్ విదేశవాణిజ్య మంత్రివర్యులు జెగార్డు భారత ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలు కొనసాగించారు.

చర్చల్లో తమ తమ దేశాల ఆర్థిక పరిస్థితులను సమీక్షించుకున్నారు. ద్రవ్యోల్బణ పరిస్థితిని నిరోధించడానికి భారత ప్రభుత్వం "అయిష్టంగా" తీసుకున్న చర్యలనుగురించి శ్రీ సుబ్రహ్మణ్యం అయనకు వివరించారు.

దేశంలో 1974 సెప్టెంబరు వరకు టోకు ధరల సూచి సూచికి 2½ శాతం చొప్పున పెరిగిందని ప్రస్తుతం గత సంవత్సరంలోని ఈ మాసాల్లో కంటె అది 6 శాతం ఎక్కువగా ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు గత సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తి మొత్తం 104 కోట్ల టన్నులు కాగా అది ఈ సంవత్సరం 114 కోట్ల టన్నులకు పెరిగిందని, అలాగే పారిశ్రామిక ఉత్పత్తికూడా పెరిగిందని అయన అన్నారు.

నేడు ముమ్మరం, నిరుద్యోగ సమస్యల భారాన్ని తగ్గించడానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఫ్రెంచ్ విదేశ వాణిజ్య మంత్రి జెగార్డు వివరించారు.

అమెరికాలో దరల పెరుగుదల రేటు కొద్దిగా తగ్గిందని తెలిపారు.

కౌలాలంపూర్: గంజాయి పండించే వారికి మరణశిక్ష విధించే బిల్లును మలేషియా పార్లమెంటులో విన్న ప్రవేశపెట్టారు.

విశాలాంధ్ర

1975 డిసెంబరు 17 బుధవారం

రాష్ట్రాల ఆర్థిక వనర్లు

అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన పెట్టుబడుల సేకరణలో రాష్ట్రాలు తగినంతగా తమ ఆంతరంగిక వనర్లను సమీకరించడంలో ఆసక్తి చూపడంలేదని ప్రణాళికా సంఘం, కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ అనేక సందర్భాల్లో పేర్కొనడం జరిగింది. జాతీయాభివృద్ధినుండలి సమావేశాలలోను, ప్రణాళికా పరిమాణాల నిర్దేశానికి జరిగే చర్చల సందర్భంలోనూ యీ విషయాన్ని పదేపదే నొక్కి చెప్పడం అనవాయితీ అయిపోయింది.

తాజాగా విడుదలయిన రిజర్వుబ్యాంకు సమీక్షానివేదికలో రాష్ట్రాల ఆర్థికపరిస్థితుల పరిశీలనానంతరం అదే అభిప్రాయం వ్యక్తంచేయబడింది. జాతీయాదాయం పెరుగుదలకు, పన్నుల రూపంలో వచ్చే ఆదాయానికి పొంతన లేనివిధంగా రాష్ట్రాల వనర్ల సమీకరణ విధానాలున్నట్లు ఆ నివేదిక పేర్కొంది. ఇటీవలికాలంలో వివిధ రూపాల్లో కొత్తపన్నులను రాష్ట్రాలు విధించినప్పటికీజాతీయఆదాయంతోపోల్చినపుడు ఆ దాయంపన్నులపెరుగుదల నిష్పత్తి పడిపోతున్నట్లు ఆ పరిశీలనలో తెలియజేయబడింది.

ప్రత్యేక్షపన్నులపరిధినుండి వ్యవసాయరంగంలో సమకూరుతున్న వనర్లను మినహాయించడం ఈ పరిస్థితికి కారణమని రిజర్వుబ్యాంకు అభిప్రాయపడింది. సాంప్రదాయకంగా వస్తున్న పన్నుల పద్ధతినే కొనసాగించడం మూలంగా అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అదనపు నిధుల సమీకరణలోగాని, ఏటేటా పెరిగిపోతున్న తమ బడ్జెట్‌లోటును భర్తీ చేసుకోవడంలోగాని రాష్ట్రాలు విఫలమవుతున్నట్లు ఆ పరిశీలన వెల్లడించింది.

ఆంతరంగిక వనర్ల సమీకరణను సంబంధించి ప్రత్యేకించి వ్యవసాయరంగంలో ప్రోగుపడుతున్న మిగులు ఆదాయాల నుండి నిధులు సమకూర్చుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించదగిన పన్నుల వ్యవస్థ ఏ విధంగా వుండాలన్న అంశంపై నిపుణుల సంఘాలు అనేకం అధ్యయనం చేశాయి. గత నాలుగు ప్రణాళికల కాలంలోనూ ఇరిగేషన్, విద్యుత్, ఎరువులు మొదలైన రంగాలలో వేల కోట్ల మొత్తాలలో పెట్టిన పెట్టుబడుల వల్ల ప్రయోజనాలు పొందిన ధనాఢ్య వర్గాల మిగులు సంపదనుండి నిధులు రాబట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయవలసినంతగా చేయలేదని పై సంఘాలు దాదాపు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి.

ఈ విషయమై సుప్రసిద్ధ ఆర్థికవేత్త డా॥ కె యస్. రాజ్ అధ్యక్షతన నియమించబడినసంఘం కొన్ని ప్రగతిశీలమైన సిఫారసులను చేసింది. కమతాల పరిమాణాన్నిబట్టి వృద్ధిక్రమానుగతంగా వ్యవసాయ రంగంలో పన్నులపద్ధతినిపునర్వ్యవస్థీకరించడంద్వారా వనర్ల సమీకరణ, ఆర్థికాభివృద్ధి క్రమంలో వివిధ వర్గాలమధ్య ఏర్పడుతున్న అంతరాలను తొలగించడం అన్న రెండు లక్ష్యాలను సాధించవచ్చునన్నది ఆ సిఫారసుల ప్రధాన ధోరణి

కాగా యిప్పటికీ అనేక రాష్ట్రాలు రాజకీయ వత్తిళ్ళు, యితర కారణాలవల్ల ఆ సిఫారసుల నమలు జరిపేందుకు పూనుకోలేదు. ఎప్పటినుండో వస్తున్న భూమిశిస్తు, నీటి తీరువా, విద్యుత్ లెట్లు,అమ్మకంపన్ను పెంచడం,అదే ప్రాతిపదికపై వాణిజ్య పంటల పన్నులాంటి కాలదోషం పట్టినపద్ధతుల నే అనుసరిస్తున్నాయి ఆంధ్రప్రదేశ్‌తో సహా కొన్ని రాష్ట్రాల్లో యిటీవల ఆంతరంగిక వనర్ల సమీకరణ పేరిట జరిగింది కూడా యిదే ఈ పరిస్థితి మారనంతవరకు రిజర్వుబ్యాంకు నివేదికలో పేర్కొన్న విధంగా రాష్ట్రాల ఆర్థిక దుస్థితి నివారింపబడటం సాధ్యంకాదు.

గుంటూరులో తిరిగి హోటల్ రేట్ల పెంపు

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు డిసెంబరు 16

గుంటూరు పట్టణంలో హోటల్ యజమానులు ఈనెల 1 వ తేదీనుండి కాఫీ హోటళ్ళలో తినుబండారాల రేట్లను తిరిగి పెంచారు

అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాత జిల్లా అధికార్లు జోక్యంతో కొన్ని నిదార్లాలు ముఖ్యంగా ఇడ్లీ దోసె, మసాలా దోసె, కాఫీ మున్నగు వస్తువుల రేట్లను గి పైసలు తగ్గించారు ఇప్పుడు ఆ ధరలన్నీ పెంచేశారు

హోటల్ యజమానుల వాదం

ప్రభుత్వం ఇటీవల హోటళ్ళపర్మిట్లను రద్దుచేస్తూ జారీచేసిన ఉత్తరువులు అందువలన గతంలో ఇస్తున్న టిఫిన్లలో ఒక్కొక్క పర్మిట్‌కి నెలకు అదనంగా 3 రూపాయలు మిగులుతున్నాయని అంటున్నారు. అందువల్ల ధరలు యీనాటి 45 పైసలకు చిన్న 50 పైసలకు తిరిగి ఇటీవల 75 పైసలకు పెరిగినదని నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగినవని వాదిస్తున్నారు

హోటళ్ళలో అవసరమైన ఎండుమిరపకాయలు వంటనూనె యానలు హోటళ్ళ యజమానులు వాడిస్తున్నట్లు పెరగలేదు ఆపై పిడ్డ ఉత్పత్తి బాయిలో ధరిమాడి స్థిరత్వం లేకుండా వున్నాది

మండిపోతున్న కూరగాయలు

ప్రతి ఒక్కరికి అవసరమైన కూరగాయల ధరలు మాత్రం విపరీతంగా పెరిగిపోతున్నవి

వచ్చిన మిరపకాయలు కిలో 2.00 రూపాయలు, దొసకాయలు కిలో రు 1.20 పైసలు, రాముములగకాయలు కిలో రు 2-40 బంగాళదుంపలు కిలో రు 1 80 రు. 1.50, బెండకాయలు రు. 1.40 వంకాయలు కిలో 0.70 పైసలకు అమ్ముతున్నారు

పట్టణ యువజన సమాఖ్య అధ్యక్షునిపై ప్రకటన

యువజన సమాఖ్య గుంటూరు పట్టణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీయం రామ్మోహన్ పు హోటళ్ళలో రేట్ల పెంపుదలకూ గాయలు మున్నగునాటి ధరల పెంపుదలను నిరసిస్తూ యీ రేట్ల పెంపులను అరికట్టుటకు ప్రభుత్వ అధికారు చర్యలు గైకొని అమలు చేయాలని లేకున్న సామాన్య మధ్య తరగతి ప్రజలు యువకులలో ఆసంతృప్తి పెరిగే ప్రమాదమున్నదని ఒక ప్రకటనలో హెచ్చరించారు

జనవరి 5 నుంచి మహాత్మ్యా కమిషన్ విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 16

రైల్వేమంత్రి శ్రీ ఎల్. యన్ మిశ్రా మృతికి కారణభూతమైన సమస్తిపూర్ బాంబు పేలుడుకు సంబంధించిన విచారణ జనవరి 5 నుండి తిరిగి ప్రారంభమవుతుంది.

కీ॥ శే॥ ఎల్. యన్. మిశ్రా తమ్ముడు దీపాడు ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా కమిషన్ ముందు హాజరై ఆరోజు సాక్ష్యం చెబుతారు.

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘ విధి

'లక్ష రూపాయల లక్ష్యాన్ని సాధించండి'

గ్రామీణ ప్రజాసంఘాలు స్వతంత్రంగా అనీముల నిర్వహించుటలోను వారి స్వంత నిధులను సమకూర్చుటలోను, వారి కార్యకర్తలకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించటంలోను వారి సంఘాల పాలకమండలిలను విస్తరించటంలోను, ఉద్యమాల నిర్వహణలోను, వారి సంఘాలు ప్రజాతంత్రంగా ఎలా చేయుటలోను వివిధ స్థాయిలలో పార్టీ సమితులు, కమిటీలు కడిగి సహాయపడాలి" భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానం —ఏప్రిల్ 75

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నటువంటి ఈ సమయంలో అన్ని కలసి ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాం ఒక్కొక్క రంగంలో గొప్ప లక్ష్యాలను సాధించటానికి కార్యక్రమం తీసుకున్నాం రాష్ట్రసమితి కార్యవర్గం వివిధరంగాలలో లక్ష్యాలను ప్రకటించింది జిల్లా జాలూకా సమితులు యింకా పుష్కలంగా తమ లక్ష్యాలనుమించి కార్యక్రమాన్ని సాధించటానికి కార్యక్రమాలు రూపొందించు కున్నాడు.

వ్యవసాయ కార్మిక సంఘవిధి మరూరు 75 నెలలు పనులు చేయాలని నెల్లూరు నెలలో జరిగిన రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. వివిధ జిల్లా సమితులు తర్వాత మీదట "లక్ష రూపాయల విధి లక్ష్యాన్ని" చేపట్టాయి దీన్ని సాధించటానికి కార్యక్రమం తీసుకున్నారు వ్యవసాయ కార్మిక సంఘానికే లక్ష రూపాయల నిధిని వసూలు చేయాలనే నిర్ణయం ఎంతో గొప్ప విషయం ఇంతవరకు పార్టీ యింత పెద్ద లక్ష్యాన్ని నిర్ణయించి వుండలేదు అయితే ప్రస్తుత నిర్ణయం ఆధారం లేనిది ఎంత మాత్రంకాదు

దేశంలో అభివృద్ధివిరోధకశక్తులకు వ్యతిరేకంగా మొదటినుండి వ్యవసాయ కార్మిక వర్గం మొక్కవోని ధైర్యంతో గ్రామీణ ప్రాంతాలలో ముందుండి పోరాడుతున్నది. రంగంలోను యిప్పుడు యీ విషయం రుజువైనది నేదేర్పడిన అత్యవసరపరిస్థితి ప్రకటన వ్యవసాయ కార్మికవర్గం అహర్నిశలూ పనిచేసింది అనుభవిస్తున్నది.

"సమసీమైన వ్యవసాయ కార్మిక, రైతు ఉద్యమం మాత్రమే మితవాద అభివృద్ధి విరోధకులకు వ్యతిరేకంగాను ప్రజాతంత్ర ఇరోధనానికి జరిగే పోరాటంలో గ్రామీణ శ్రామిక ప్రజలను ఐక్యపరచి, పటిష్టపరచి చెయ్యడంలోను, మితవాద శక్తుల ప్రచారంలో మధ్య తరగతులకు చెందినవారు కొట్టుకుపోకుండా కాపాడడం లోను కీలకపాత్ర వహిస్తుంది" అని విజయవాడ పార్టీ కాంగ్రెస్ తీర్మానించింది

ఇదే సందర్భంలో ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమాన్ని వ్యవసాయ కార్మికవర్గం అహర్నిశ్రోంది అందులో తమకు సంబంధించిన కార్యక్రమం ఎంతో వున్నది దాన్ని అమలు జరిపించుటకు ఎన్నడు లేనంతగా వ్యవసాయ కార్మిక వర్గం ఆత్మ విశ్వాసంతో కదులుతున్నది కమ్యూనిస్టుపార్టీ చొరవతో వారముందుండి నడిపిస్తున్నది ఈ కార్యక్రమం పూర్తిగా భూస్వామ్య విధానానికి వ్యతిరేకమైనది. దీనిని అమలు జరిపినప్పుడు ముఖ్యంగా లాభపడేది వ్యవసాయ కార్మికవర్గం. కాబట్టి

శ్రీ సుజ్జుల యల్లమందారెడ్డి

తాను ఉత్సాహంగా పనులుతున్నాడు.

అత్యవసర పరిస్థితి ప్రకటనానంతరం పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం యీ వర్గాన్ని సమీకరించటానికి, వారి కోర్కెలు సాధించటానికి గొప్ప కృషి సాగిస్తున్నాడు దంతర్గ సంఘటన పోరాటాలకు పాగుల అనుమతిని సాధించటం, ఇంత స్థిరాలు యిప్పించడం, సహకార సంఘాలద్వారా ఋణాలిప్పించడం, కూలి రేట్ల పెంపకం, సాంఘిక దురాచారాలను ప్రతిఘటించటం - మొదలగు కార్యక్రమంలో మనం ఇంతకు ముందుకంటే చొరవతో కదులుతున్నాము

పిలిచిందే తడవుగా వ్యవసాయ కార్మికులు ఏమూలకైనా ఉత్సాహంగా హాజరవుతున్నారు. మన కార్యకర్తల సహకారం కోసం మన అభీష్టులకు విరుద్ధంగా పనిస్తున్నారు

మన రాష్ట్రంలో టూసంస్కరణల తప్పుడు అమలుకై ప్రయత్నం కార్యక్రమం చేపట్టింది. కార్యక్రమం సాగుతున్నది. ఈ కార్యక్రమంవల్ల ప్రధానంగా లాభపడేది వ్యవసాయ కార్మికవర్గం కనుక సంబంధించిన కార్యక్రమం ఎంతో వున్నది దాన్ని అమలు జరిపించుటకు ఎన్నడు లేనంతగా వ్యవసాయ కార్మికవర్గం ఆత్మ విశ్వాసంతో కదులుతున్నది కమ్యూనిస్టుపార్టీ చొరవతో వారముందుండి నడిపిస్తున్నది ఈ కార్యక్రమం పూర్తిగా భూస్వామ్య విధానానికి వ్యతిరేకమైనది. దీనిని అమలు జరిపినప్పుడు ముఖ్యంగా లాభపడేది వ్యవసాయ కార్మికవర్గం. కాబట్టి

కదిలించాలి

ఐక్యకార్యాచరణ

విస్తృత ప్రాతిపదికపై కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసుపార్టీ ఐక్య కార్యాచరణకు నడుమతో అవకాశాలేర్పడ్డాయి. ముఖ్యంగా కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల నేతృత్వమున్న వ్యవసాయ కార్మికులను ఐక్యపరచి కార్మికులకు చేయటానికి సరైన పరిస్థితులున్నాయి అంతేగాక ఐక్యతకు అడ్డుకట్టలు వేసే మార్క్సిస్టుపార్టీ నేతృత్వమున్న వారిని యీ కార్యక్రమంలో కలుపుకోవటానికి అవకాశాలున్నాయి

"అటువంటి సుస్థిరమైన వర్గ ప్రాతిపదికను ఏర్పరచటం శ్రామిక రైతాంగం వ్యవసాయ కార్మికుల సమీకరణ ఐక్య ప్రజాఉద్యమాన్ని నిర్మించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మితవాద అభివృద్ధి విరోధులు ఎదురుదాడిని తిప్పికొట్టేందుకు ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచటంచేసి ప్రజల జీవితాన్ని పరిరక్షించేందుకు అవసరమైన అనుకూల పరిస్థితులను సృష్టించేందుకు తగిన శక్తి సామర్థ్యాలను పార్టీ సంపాదించుకుంటుంది" విజయవాడ పార్టీ కాంగ్రెస్ తీర్మానం

నెరవున్న అవకాశాన్నిబట్టి పని యీ గుంచుకొని గ్రామీణ శ్రామిక ప్రజలను ఐక్యపరచి ముందుకు తీసుకుపోవాలంటే అవసరమైన వ్యవసాయ కార్మిక, రైతు సంఘాలు మనం నిర్మించాలి.

ఇది మనముందున్న అత్యంత ప్రాముఖ్యమైన విషయం. బలమైన సంఘాలు లేకుండా సత్ఫలితాలను సాధించలేం. ప్రజాసంఘాలు పార్టీకి ప్రజలకు మధ్య వారధులవుతాయి.

వ్యవసాయ కార్మికులనుకదిలించటానికి సమీకరించటానికి, ఐక్యపరచటానికి ఎన్నడూలేని అవకాశాలున్నముందున్నాయి. పార్టీ దీనికి చొరవతో నాయకత్వం వహించి నడపాలి దానికి కావలసిన వ్యవసాయ కార్మికసంఘ నిర్మాణాన్ని వ్యవస్థీకరణ పరిశీలనకు పై స్థాయి కార్మికులను ఆర్థిక స్థోమతను కల్పించటానికి సహాయపడాలి.

"ఇప్పుడున్న వాటికంటే పెద్ద ప్రజాసంఘాలకు- సొంత ఆఫీసులు, పూర్తికాలం పనిచేసే కార్మికులు ఆర్థిక సహకారం ప్రజాతంత్ర పని విధానం అన్నిటికంటే ముఖ్యంగా స్వతంత్రంగా సమీకరించగల శక్తివున్న ప్రజాసంఘాల నిర్మాణాన్ని పార్టీ లక్ష్యంగా పెట్టుకోవాలి"

"పార్టీ పటుకుడికి గ్రామీణ ప్రజాసంఘాల సంఘటిత శక్తిసమన్వయ విపరీతమైన అంతరం ఉన్న వ్యవసాయ రంగంలో ప్రత్యేకంగా కృషిచేయడం అవసరం అని విజయవాడ పార్టీ కాంగ్రెసు నొక్కి చెప్పింది

ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరమే వ్యవసాయ కార్మికసంఘంలో మూడున్నర లక్షల సభ్యత్వాన్ని పార్టీ కాంగ్రెసు గౌరవాన్ని చేర్చిందాం ఇది దేశమొత్తం సభ్యత్వంలోనే సగం వరకు వుంటుంది ఇది మనందరికి సంతోషకరమైన విషయం మనందరం" సందేహంలేదు

వ్యవసాయ కార్మికరంగంలో వున్న యీ బృహత్తర కర్తవ్యాలను నిర్వహించాలంటే కార్యకర్తలంతా కలసి పనిచేయాలంటే కావలసిన నిధులు మనంసమకూర్చుకోవాలి అందుకే పార్టీ యీ నాడు ఎన్నడూలేనంత పెద్ద లక్ష్యాన్ని, వ్యవసాయ కార్మిక సంఘానికి లక్షరూపాయల విధిని, సాధించటానికి పనిచేయాలని నిర్ణయించింది. ముఖ్యంగా స్వర్ణోత్సవాల సందర్భంగా యింత పెద్ద లక్ష్యాన్ని నిర్ణయించుకోవటం దాన్ని సాధించటానికి మనమంతా పనిచేయటం, మనకు గర్వకారణం.

పార్టీ కార్యకర్తలు, ప్రధానంగా వ్యవసాయ కార్మికరంగంలో పనిచేసే కార్యకర్తలు రాత్రింబవళ్ళు కలసి పనిచేసి లక్ష రూపాయల లక్ష్యాన్ని సాధించాలి

తాలూకా, జిల్లా, రాష్ట్ర కోటాలను విధిగా చెల్లించాలి. అప్పుడే ఆ కేంద్రాలు పనిచేయగలవు

పార్టీ స్వర్ణోత్సవాల గౌరవార్థం లక్ష రూపాయల నిధిని సమకూర్చటానికి కదలండి అందర్నీ కదిలించండి జయప్రదం కండి.

కుర్మపల్లి గ్రామ భూస్వాముల దౌర్జన్యాలు: అరికట్టాలని ప్రభుత్వానికి శ్రీ రామశర్మ విజ్ఞప్తి

దేవరకొండ, డిసెంబర్ 16

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకా కుమ్మపల్లి గ్రామంలోని భూస్వాములు, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలపై సాగిస్తున్న దౌర్జన్యాన్ని అరికట్టి గ్రామంలో ప్రశాంతత నెలకొల్పి వసతిగా ప్రభుత్వాధికారులకు శాసన సభ్యులు, జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ బి రామశర్మ విజ్ఞప్తి చేశారు

ఇటీవల ఈ గ్రామంలోని భూస్వాములైనశ్రీయుతులు వీరబొమ్మల ఈశ్వర్యయ్య, అనుతోట జంగయ్య, వీరబొమ్మల ధనంజయ్య, ముత్తయ్యాలి ఇండ పై హైదరాబాదు సిటీ శాసనసభ్యుడు దాడి జరిపి ఇంటిలో ఉన్న 170 బస్తాల ధాన్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు

ఈ సమాచారాన్ని స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలైన శ్రీ కొర్వి ధనంజయ్య, శ్రీ అనర్థినులు తెలిపారని చెబుతూ వారి ఇండ్లపై దాడి జరిపించారు ఈ విషయం గురించి పోలీసు అధికార్లకు దరఖాస్తు యిచ్చినా తగిన చర్యలు తీసుకోవటంలేదు

అంతకుముందు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలైన అగుతోట నారయ్యను, గొల్ల యాదయ్యను, చెవిటి యాదయ్యను ఎలాటి కారణం లేకుండానే భూస్వాములు కొట్టారు.

కొర్వి ధనంజయ్య, అనుతోట శంకరయ్య యింటిపద్ద నుండగా ప్రత్యర్థులు రాళ్ళు విసిరి వెంటనే తగాదాను సృష్టించారు.

కొర్వి ధనంజయ్య, అనుతోట నారయ్య మరియు బూత్ అధికారులు ప్రాణ రక్షణ కొరకై అనుతోట శంకరయ్య యింటిలో జొరబడినారు. ప్రత్యర్థి వర్గంవారు అక్కడి యింటి పై భాగం ఎక్కి పెనా హంగామా చేశారు. గ్రామంలోని కొంతమందివ్యక్తులు, మాజీ సర్పంచ్ జోక్యంగింలు జారిని ఎదుర్కొనగా ప్రక్కనే వున్న అవుపరి పద్మనాభం యింట్లో జొరబడి, పద్మనాభయ్య భార్య అమ్మాలమ్మను విపరీతంగా కొట్టారు.

దీనిపై పర్సిల్ ఇన్‌స్పెక్టరుకు తెలుపగా కర్మపల్లి గ్రామాన్ని పరిశీలించగుడాలు చేసిన దీపత్నాన్నంతా చూచి దెబ్బలతిన్న శ్రీ కొర్వి ధనంజయ్య శ్రీ నారాయణను తోసగిరి లక్ష్మమ్మను హాస్పటల్‌లో చేర్పించారు. మరిగూడెం సబ్‌ఇన్స్పెక్టర్ గుండాలను అరెస్టుచేసి స్టేషనుకు తీసుకెళ్ళారు

శాసన సభ్యులు శ్రీ బి రామశర్మ తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పి సూర్యనారాయణ ఆ గ్రామానికి వెళ్ళి విచారించారు.

ఇలాంటి గుండా వర్గాలకు, హత్యలకు ప్రోత్సాహిస్తూ, గ్రామంలో అశాంతిని నెలకొల్పుతున్న భూస్వాములపై తక్షణ శిక్షా చర్యలు తీసుకొని గ్రామంలో ప్రశాంతతను నెలకొల్పవలసిందిగా ప్రభుత్వాధికార్లను పోలీస్ యంత్రాంగానికి శ్రీ బి రామశర్మ విజ్ఞప్తి చేశారు. (ఎ పి)

35 గ్రామాల్లో సైకిల్ ర్యాలీ

తిరువూరు తాలూకాలో

తిరువూరు, డిసెంబరు 16

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా తిరువూరు తాలూకా యువజన సమాఖ్య ఆధ్వర్యాన ఈనెల 13 14 తేదీలలో 50 మందితో ఎర్రజెండా సైకిళ్ళ ర్యాలీ 35 గ్రామాలలో పర్యటించి గ్రూపు మీటింగుల ద్వారా పార్టీ సందేశాన్ని వివరించారు.

ఈ కార్యక్రమానికి తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పి వెంకయ్య నాయకత్వం వహించారు.

సైకిల్ ర్యాలీ సందర్భంగా 13 వ తేదీ రాత్రి పెనుగొలనులో శ్రీయం బాలకోటిరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది పశ్చిమ రాష్ట్రీయ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ బి స్టాలిన్ బాబు ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ 50 సంవత్సరాల విప్లవోద్యమ నిర్మాణం, నేటి జాతీయ రాజకీయ పరిస్థితి, భారత కమ్యూనిస్టుపార్టీ చరిత్రను వివరించారు.

తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పి వెంకయ్య ప్రసంగిస్తూ, యువజన సమాఖ్య కర్తవ్యాలను వివరించారు

14 వ తేదీన కోడూరులో శ్రీ యస్. మల్లిఖార్జునరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

సభలో శ్రీ స్టాలిన్ బాబు ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ దేశంలో నిర్వహించిన పోరాటాలను, మితవాద అభివృద్ధి విరోధక శక్తుల కుట్రలను వ్యతిరేకంగా జాతీయ ప్రజాతంత్ర శక్తులను ఐక్యపరచటంలో కమ్యూనిస్టుపార్టీ పాత్రను వివరించారు

జానమద్ది ప్రజాతంత్ర ఉద్యమంలో కార్యాలములు కావలసిందిగా మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు

తాలూకా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ ఎ జగన్నాథాచార్యులు, శ్రీ పి వెంకయ్య 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని దానిని అమలు జరిపించుకోవలసిన అవసరాలను వివరించారు.

ధర్మామీటర్ల నాణ్యత పెంపు

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 15

ధర్మామీటర్లు నాణ్యంగానూ, అస్థిక రీడింగ్‌ను చూపేట్లు చూచేందుకుగానూ ధర్మామీటర్లకు సంబంధించి 181 పర్చిపికేషన్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పారు పరమాలు, సహకారాలు ఈమేరకు ఒక ఉత్తర్వును జారీచేసింది.

టీచర్ల సమస్యలపై సంక్షేమ అధికారులు

గుంటూరు సభలో శ్రీఆదినారాయణరావు వెల్లడి

గుంటూరు, డిసెంబరు 16

ఉపాధ్యాయుల సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో అకౌంటెంట్ డైరెక్టరును, జిల్లాల స్థాయిలో గజిటెడ్ స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్లను సంక్షేమ అధికారులుగా నియమించినదనినుంటూరుస్టాన్లీగర్ల్స్‌స్కూలులో ఉపాధ్యాయుల సంఘాలు ఏర్పాటుచేసిన పన్నాసభకో పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు శ్రీ పి. ఆదినారాయణరావు విల్లడించారు

జిల్లా టీచర్స్ గిల్డు జిల్లా ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్ (రి) జిల్లా ప్రవర్తనోపాధ్యాయుల సంఘాలు శ్రీ పి. ఆదినారాయణరావు విద్యాశాఖ డైరెక్టరుగా గుంటూరుకు ప్రతిపాదించి వచ్చిన సందర్భంలో ఈ నెల 15 వ తేదీన పన్నాసభ ఏర్పాటు చేశారు.

సభకు జిల్లా విద్యాధికారిణి శ్రీమతి కారదా హెచ్‌రావు అధ్యక్షత వహించారు.

సన్మానసభలో ఉపాధ్యాయులసంఘ అభ్యర్థనకు శ్రీ ఆదినారాయణరావు సమాధానమిస్తూ ప్రభుత్వం ఉపాధ్యాయుల శ్రేయస్సుకై ఎర్పరచిన సంక్షేమ అధికారుల నియామకం విధానం ఆశించినంత ప్రయోజనాలను చేకూర్చలేక పోయిందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ టీచర్స్‌యూనియన్ పుస్తకాధ్యక్షులు శ్రీ ఏ జగన్నాథం ముఖ్య అతిథులు విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఆదినారాయణరావును వేదికపైకి ఆహ్వానించారు.

జిల్లా టీచర్స్‌గిల్డు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. భీమశంకరరావు సన్మాన పత్రం చదివారు.

వేదికపైన శ్రీ ఆదినారాయణరావుతో పాటు శ్రీ యన్. గోపీనాథరావు శ్రీ పి. ఎ. సుబ్బన్న మున్నగువారు ఆసీనులయ్యారు

శ్రీ కె రాధాకృష్ణమూర్తి వందన సమర్పణతో సన్మాన సభ విజయవంతంగా ముగిసింది.

గుంటూరులో చేపల విక్రయ కేంద్రాలు

మత్స్యశాఖామంత్రి చే ప్రారంభం

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, డిసెంబరు 16

ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక కార్పొరేషన్ తరఫున చేపలను గుంటూరులో విక్రయించుటకు 6 విక్రయకేంద్రాలను ఏర్పరచారు.

విక్రయకేంద్రాలకు నిన్న సాయంత్రం పట్టాభిపురంలో రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భమున జరిగిన సభకు డి. ఆర్ ఓ శ్రీ కె యస్ కర్మ అధ్యక్షత వహించారు.

మత్స్యశాఖామంత్రి శ్రీ డి సుబ్బరామయ్య మాట్లాడుతూ గుంటూరులో 5 బూతులు ప్రారంభించవలసి వుండగా ప్రస్తుతం 4 బూతులు మాత్రమే ప్రారంభిస్తున్నామని ఒకటి మత్స్యకారులకు ప్రభుత్వం కేటాయించినదని వివరించి, జూకులవిస్తీర్ణతకు మత్స్యకారులు ముందుకు రానందుకు విచారం వ్యక్తంచేశారు.

శ్రీ సుబ్బరామయ్య తమ ప్రసంగం కొనసాగిస్తూ రాష్ట్రప్రభుత్వం 60 లక్షల రూపాయలు వెచ్చించి 2 ట్రాలర్ బోటులను దిగుమతి చేసుకొనుటకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి హామీ యిచ్చినదని అన్నారు.

ఏపిఏసి కార్పొరేషన్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించుటకు కార్పొరేషన్ కార్యాలయాన్ని 1976 మార్చినాటికి కాకినాడకు మార్చనున్నట్లు మంత్రి శ్రీసుబ్బరామయ్య తెలియజేశారు.

సభ్యుడి పథకాన్ని ఎటి సార్థకతలోను ప్రభుత్వం రద్దు చేయబోదని హామీనిచ్చారు.

ఏపిఏసి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్ కృష్ణమూర్తి మాట్లాడుతూ మత్స్యకారులకు దళారులు దోపిడీ నుండి కాపాడుటకే ఆగమంగానే విక్రయకేంద్రాలను ఏర్పాటుచేసినట్లు వివరించారు.

డి. ఆర్ ఓ శ్రీ కె యస్. కర్మ మాట్లాడుతూ నైలాన్ దారాలు సమృద్ధిగావరగా చేయవలసిందిమత్స్యపరిశ్రమ అభివృద్ధి చెందలేదని అంటూ రాష్ట్రంలో నైలాన్ దారాలను తయారుచేయుకర్మాగారాన్ని నెలకొల్పాలని సూచించారు.

గుంటూరు జిల్లాలో 25 వేలరూపాయలు జరీదు చేయు నైలాన్ దారాన్ని ప్రభుత్వం ఏపిఏసి కార్పొరేషన్ ద్వారా మత్స్యకారులకు పన్నీరీగా యిస్తుందని తెలియచేశారు.

ఆంధ్రా బ్యాంకు రీజినల్ మేనేజరు శ్రీ ఎ గోపాలకృష్ణ మాట్లాడుతూ విశాఖపట్నంలో నాలు పెడవలు నిర్మించుటకు తమ బ్యాంకు మత్స్యకారులకు రుణాలు యిస్తుందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏపిఏసి కార్పొరేషన్ డైరెక్టరులో ఒకరు శ్రీ లక్ష్మణరావు ప్రసంగిస్తూ వందయితీల ఆధీనంలోవున్న గ్రామాలలో నీ చెరువులను మత్స్యకారుల ఆధీనంలోకి జరీబీచేస్తే పాడలపాడు విధానం అరికట్టాలని మత్స్యకారుల వృత్తిని కాపాడుటకు ప్రభుత్వం యిస్తున్న సబ్సిడీలను రద్దు చేయాలని కోరారు

అనంతరం 10 వేల రూపాయలు విలువగల నైలాన్ దారాలను 30 మంది మత్స్యకారులకు మంత్రి శ్రీ మునిస్వామి పంపిణీ చేశారు

పార్టీ నిర్మాతలు

కామ్రేడ్ చింతపల్లి పాపారావు

త్త్వపాకి గుళ్ళకు ఎదురొమ్ము పెట్టి ప్రజలకోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరాధి వీరుడు చింతపల్లి పాపారావు కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా బుద్దవరంలో పెదరైతు కుటుంబంలో జన్మించాడు 1939 కమ్యూనిస్టుపార్టీలో చేరాడు. యువజన సంఘాలలో కృషి చేస్తూ 1943 లో తాలూకా యువజన సంఘార్థక్షుడుగా పనిచేశారు పార్టీ పిలుపునందుకొని తన పదెకరాలను అమ్మి పార్టీకి యిచ్చాడు.

యుద్ధకాలంలో బొంగు మార్కెట్టును అరికట్టడానికి కృషి చేశాడు. కృష్ణాపురంలో నిర్బంధ ధాన్య సేకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రముఖపాత్ర

కోటి రూపాయల వ్యయంతో హైద్రాబాద్‌లో సైన్సుమ్యూజియం

గుంటూరులో రాష్ట్ర విద్యామంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 15

త్వరలో కోటి రూపాయలు వెచ్చించి రాష్ట్రప్రభుత్వం హైదరాబాదులో సైన్సు మ్యూజియం నెలకొల్పనున్నదని విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు ఈనెల 14 వ తేదీన ఇక్కడ తెలియచేశారు.

స్టాల్ గర్ల్స్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రదర్శనను ప్రారంభిస్తూ విద్యా మంత్రి యం. వి. కృష్ణారావు ప్రతి పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రానికి ఒక సైన్సు మ్యూజియంను అనుబంధించే ఏర్పాటు చేయాలని సూచించారు.

21 జిల్లాలకు చెందిన వివిధ వాతావరణాలు యీ ప్రదర్శనలో వెల్లడైనాయి. సుమారు 800 రకాల శాస్త్ర పరికరాలను యీ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు.

మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ డైరెక్టరు శ్రీ ఏ. అనినాయణ తెలుగు అధికార భాషా కమిటీ అధ్యక్షులు శ్రీ వానలాల గోపాలకృష్ణయ్య యస, సి ఇ ఆర్. టి. డైరెక్టరు శ్రీ వి. గోపీనాథరావు కృష్ణాజిల్లా విద్యా శాఖాధికారి శ్రీ సి ఏ సుబ్బన్న లతో కలసి విద్యామంత్రి స్టాల్‌గర్ల్స్ స్కూలులో ఏర్పాటు చేసిన శాస్త్రసాంకేతిక ప్రదర్శనను కొద్దిసేపు వరికించిన తదుపరి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి శారదా హెచ్. రావు ప్రసంగించారు.

విద్యామంత్రి శ్రీ కృష్ణారావు తమ ప్రసంగం కొనసాగిస్తూ శాస్త్రీయ దృక్పథం పిల్లల ఆసక్తిని, అభిరుచిని పాఠ్యాంశాలలో పెంపొందించుటకు ఇటువంటివి తోడ్పడతాయని ఉపాధ్యాయుల కృషి పైనే ఇది ఆధారపడి వుంటుందని అన్నారు.

ఈ ప్రదర్శనలలో జిల్లా, రాష్ట్రస్థాయిలలో బహుమతులు గెలుచుకున్నవారికి ప్రభుత్వం స్కాలర్‌షిప్పులు ఇవ్వనున్నదని విద్యా మంత్రి ప్రకటించారు.

పిల్లల ప్రయోజనార్థం సైన్సును ప్రోత్సహించుటకు పరిశ్రమల యజమానులు సాహిత్యం అందజేయాలని విద్యా మంత్రి సూచన చేశారు.

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఏ. అనినాయణ సభకు అధ్యక్షత వహిస్తూ 50 శాతం పాఠశాలలో సైన్సును బోధించుటకు అవసరమయిన లేబరేటరీల లేకపోవటంవల్ల విద్యార్థుల్ని వ్యక్తం చేశారు.

ఈ ప్రదర్శనల ప్రయోజనాన్ని సంతరించుటకు సావనీర్‌ను ప్రభుత్వం ప్రకటించనున్నదని ఆయన తెలియజేశారు.

అనంతరం శ్రీ వానలాల గోపాల కృష్ణయ్య ప్రసంగిస్తూ ఇటువంటి ప్రదర్శనలను గ్రామాలలో కూడా ఏర్పాటు చేయాలని సూచించి ప్రస్తుతం పట్టణాలలో వున్న పాఠశాలల్లో లేబరేటరీల వసతులతో సైన్సును బోధిస్తూ గ్రామాలలో లేబరేటరీల ఏర్పాటు లేకుండా రెండు వర్గాలను ఒకే ప్రమాణంతో పరీక్షించటం ప్రమాదకరమని పేర్కొన్నారు.

శ్రీ గోపీనాథరావు స్వాగతం చెబుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడమే ఈ ప్రదర్శనల లక్ష్యమని అన్నారు.

అదనపు జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి శారద హెచ్. రావు వందన సమర్పణ చేశారు.

ఈ ప్రదర్శన ఈ నెల 18 వ తేదీవరకు వుంటుంది.

ముఖ్యమంత్రికి వికారాబాద్‌తాలూకా రైతుసంఘం విజ్ఞప్తి

వికారాబాద్, డిసెంబరు 13

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వికారాబాద్ తాలూకాకు విచ్చేయనున్న సందర్భంగా ఈనెల 7 వ తేదీన తాలూకా రైతుల పక్షాన రైతుసమస్యల గురించి ఒక మెమోరాండం సమర్పించారు.

ఈ సంవత్సరం అధికవర్షాలవల్ల పూర్తిగా పంటలు రిపేరుపడ్డాయి. సన్నకారు, మధ్యతరగతి వ్యవసాయదార్లు అధికంగా చాలా దెబ్బతిన్నారు.

కాబట్టి ప్రభుత్వంవారు సానుభూతితో ఆలోచించి, కిస్తు రెమిషన్ ఇవ్వాలని, వాణిజ్యపంటలపై పన్నులను రద్దుచేయాలని ప్రభుత్వం అన్ని రకాల రుణాన్ని వాయిదా వేయాలని, గ్రామపరిధి సహకారసంఘాల రుణాల వసూళ్ళను వాయిదా వేయాలని మెమోరాండంలో ముఖ్యమంత్రికి తెలియజేశారు.

సత్వాల వ్యవసాయదారుల అసోసియేషన్

ఆదిలాబాద్, డిసెంబరు 15

పార్టీయేతర సత్వాల వ్యవసాయదారుల అసోసియేషన్ అధ్యక్షులుగా గిరిజన అభ్యర్థి శ్రీ గొండ జంగ్ ఎన్నికయ్యారు.

ఈ నెల 7 వ జరిగిన జనరల్ బాడీ సమావేశానికి 12 గ్రామాలలోని మొత్తం 3 210 మంది సభ్యులలో 2 327 మంది హాజరయ్యారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ జి గంగారామ్, కార్యదర్శిగా శ్రీ వి నామ్‌దేవ్, సహాయ కార్యదర్శిగా శ్రీ డి భోజన్న, కోశాధికారిగా శ్రీ పి. రాజన్న ఎన్నికయ్యారు.

సత్వాల ప్రాజెక్టువిస్తారాన్ని సత్వరమే ప్రారంభించవలసిందిగానూ, వాణిజ్య ఎన్నులు వసూలును ప్రభుత్వ రుణాల వసూలును నిలుపు చేయవలసిందిగానూ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఆదిలాబాద్ పోస్టల్ సిబ్బంది సమావేశం

ఆదిలాబాద్, డిసెంబర్ 15

ఆదిలాబాద్ పోస్టుమెన్, ఇ. డి. ఉద్యోగుల వార్షిక సమావేశం శ్రీ సత్యయ్య, డి కె. కరియయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది.

ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నిక చేసుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ ఎన్ భూమన్న, ఉపాధ్యక్షులు శ్రీయుతులు మహమ్మద్ ఇసా కుదీన్ షేక్ హామద్, కార్యదర్శి శ్రీ బోశెట్టి సహాయ కార్యదర్శులు శ్రీయుతులు ఎ గంగారెడ్డి, కె రాజన్న. ఉపసహాయ కార్యదర్శి శ్రీ టి. బుచ్చయ్య. కోశాధికారి మహమ్మదీ అజీముద్దీన్, సహ కోశాధికారి శ్రీ జె చంటి ఆడిటర్ శ్రీ యం ఎ. గఫూరీలను ఎన్నుకొన్నారు.

సంయుక్త కార్యాచరణ సమితి ఏర్పాటు

విద్యుత్ పనివారిసమస్యలపై

కొత్తగూడెం, డిసెంబర్ 14

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ హౌస్‌వర్కర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు వర్కర్స్ యూనియన్ ఆఫీస్ బేరర్లు గత నెల 16 వ తేదీన కొత్తగూడెంలో శ్రీ ఎ. గురుప్రసాదరావు (అధ్యక్షత) అధ్యక్షతన సమావేశమై విద్యుత్ పనివారల సమస్యలపై రాయబారం వెళ్ళేందుకు సంయుక్త కార్యాచరణ సమితిని ఏర్పాటు చేశారు శ్రీ ఎం. కొమురయ్య చైర్మన్‌గా, శ్రీ సి హెచ్. సత్యనారాయణ కన్వీనర్‌గా, శ్రీ ఎ గురుప్రసాదరావు జాయింట్ కన్వీనర్‌గా, శ్రీ కె. వి భద్రయ్య కోశాధికారిగా, మరో 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

గంజాయి అమ్ముతుండగా ఒక వ్యక్తి అరెస్టు

ఈ నెల 17 వ తేదీన కొత్తగూడెం పట్టణంలోని శ్రీ భరత్ పాన్‌షాపు యజమాని 200 గ్రాముల గంజాయి అమ్ముచుండగా పోలీసు కానిస్టేబుల్ శ్రీ పి. గా, రిజర్వ్ పోలీస్ శ్రీ చాంద్, అబ్దుల్ కరీమ్ పట్టుకొన్నారు.

మూడవ టౌన్ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరెడ్డి కేసును నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఆత్మహత్య

రుద్రంపూర్ ఏరియాలోని 5 వ నెంబరు ఇంక్లైన్‌లో ఓవర్ మెన్‌గా పనిచేస్తున్న శ్రీ బి. రామస్వామి కాలరీస్ మేనేజర్ సమక్షంలో ఆత్మహత్య చేసుకొని ప్రయత్నించగా అతనిని రెండవ టౌన్ పోలీసు సేవకు అప్పగించారు. తరువాత అతనిని పోలీస్‌వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా తప్పించుకోబోయి రైలు క్రిందపడి భద్రావలంలోను సమీపంలో మరణించాడు.

మరో ఆత్మహత్య

రుద్రంపూర్ ఏరియా క్వార్టర్లలో వుండే శ్రీ బోయ చిన్నయ్య (7వ నెంబర్ ఇంక్లైన్) ఈ నెల 19 వ తేదీన హనుమాన్ బస్తీ సమీపంలో రైలుక్రిందపడి ఆత్మహత్య చేసుకొన్నాడు రోజువారీ కూలీగా పనిచేసే ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. (వి వి)

ప్రభుత్వానికి తెలంగాణా యస్.జి.ఓ. యూనియన్ విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 15

ఉద్యోగులకు వేతనాలు చెల్లించే రోజువారీలలోనూ, ఇతరచోట్ల సాధ్యమైనంతమేరకు ఎండలు నాశనమైనందున ప్రభుత్వంవారు మామిడిపండ్లు, వాణిజ్య ఎన్నులను రద్దు చేయాలని తెలంగాణా యస్. జి. ఓ. యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది

రాష్ట్రయూనియన్ స్థాయిమండలి రెండు రోజుల సమావేశం నేడు ముగిసింది. మద్యపాన నిషేధానికి వ్యతిరేకంగా 12 అంశాల కార్యక్రమాన్ని సమావేశం పూర్తిగా బలపరచింది. ఈ దురాచారంవల్ల అనేకమంది ఉద్యోగుల కుటుంబాలు దెబ్బతిన్నాయని సమావేశం తెలిపింది.

ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో మాదిరిగానే జనవరి 26 ఆగస్టు 15, అక్టోబరు 2వ తేదీలలో మద్యపానాలు అమ్మకాన్ని నిషేధించవలసిందిగా సూచించింది

చిత్తశుద్ధిగల ఉద్యోగులను వేధించేందుకు దాటితీస్తున్న రహస్యపైళ్ళ నిర్వహణను రద్దుపరిచాలని సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వోద్యోగుల విస్తృత పదవీ విరమణకు సంబంధించి మార్గదర్శక సూత్రాలను రూపొందించవలసిందిగా కూడా కోరింది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులమధ్య ప్రభుత్వ, పైవేటురంగ ఉద్యోగుల మధ్య వేతనాల వ్యత్యాసాలు తొలగించాలని తాలూకా కేంద్రాలలోని ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సును రుంజూరు చేయాలని యూనియన్ అధికార పేరర్లకు జన్యుపాసులను ఇవ్వాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది

భూమిశిస్తు రద్దుకు అలంపూరు తాలుకా రైతుసంఘం విజ్ఞప్తి

అలంపూరు డిసెంబరు 15

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూరు తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం యిటీవల శ్రీ డి రామకృష్ణయ్యగుప్త అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో యీ దిగువ తీర్మానాలు చేశారు తాలూకాలో యీ సంవత్సరం అధిక వర్షాలవల్ల అన్నిరకాల పంటలు నాశనమైనందున ప్రభుత్వంవారు మామిడిస్తు, వాణిజ్య ఎన్నులను రద్దు చేయాలని రెండవపంటకు రైతులకు పత్తాలు, ఎరువుల నిమిత్తం అప్పుకు సహాయం చెయ్యాలని. ఆర్ డి యస్. కాలువల క్రింద అయకట్టులో ఉన్న చెరువులకు నీటి సరఫరా హామీ ఇవ్వాలని కోరారు

ఈ తాలూకాలో దాదాపు 20 వేల ఎకరాలలో వి. యస్ టి. కంపెనీకి కౌపలసిన సిగరెట్ పొగాకు పండుతుంది ఈ కంపెనీవారు రైతులకుపొగాకుపంట క్రింద రుణాలు ఇచ్చారు. అధిక వర్షాలవల్ల పంట ఉత్పత్తి తగ్గిందని కారణ కంపెనీవారు కొనుగోలు ధరను క్వింటాలుకు రు 100 లకు పెంచాలని వారు ఇచ్చిన రుణాలను ప్రస్తుతానికి వాయిదా వేయాలని, బకీపడ్డ రైతులకు కూడాతిరిగి అప్పులిచ్చి దెబ్బతిన్నరైతాంగాన్ని ఆదుకోవాలని కంపెనీ వారిని కోరుతూ తీర్మానించారు.

అమెరికా బెదిరింపులపై మారిషస్ తీవ్ర విమర్శ

ఐ. రా. స డిసెంబర్ 16

ఐక్యరాజ్య సమితిసుండి ఉపసంహరించుకుంటామంటూ బెదిరింపులు చేస్తూ స్వంత దన్నా కొనుసుకునే అమెరికా ప్రభుత్వ వైఖరిని, ఆ దేశ రాయబారి చేనియర్‌మోనిహాన్ దోరణిని తృతీయ ప్రపంచదేశాలకి చెందిన ఒక ప్రతినిధి తీవ్రంగా విమర్శించారు.

మారిషస్ ప్రతినిధి రాధాకృష్ణాంపాల్ జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు ఐక్యరాజ్యసమితిని; దానిపాత్రను పటిష్టపరచకం చేయటానికిగాను నిబంధనావళిని సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ కాలాన్ని పొడిగించే తీర్మానంపై ఆయన మాట్లాడారు. ఈ తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ఆమోదించింది

వర్తమాన దేశాల మెజారిటీపైనా అమెరికా ఆరోపణలను, కృతియ ప్రపంచ దేశాలపై అమెరికా రాయబారి మోనిహాన్ విమర్శలను రాంపాల్ తిరస్కరించారు.

మోనిహాన్‌ను "యూనివర్సల్ గురు"గా సంబోధిస్తూ ఆయన అనువరిస్తున్నతీరులను పై విధి కొనసాగేవక్షంలో తమ ప్రభుత్వాలు ఎలా గౌరవాన్ని కాపాడుకునే విధి దేశాల ప్రతినిధివర్గాలు రోమన్ సెనెట్‌లో "హా ఓస్సును ఎంతకాలం పీక్కుతింటావు కాటాలాస్" అని సిసిరో యిచ్చిన సమాధానాన్ని ఉటంకించవలసి వస్తుందన్నారు.

చిన్న దేశాలు మెజారిటీని సంపాదించి సందర్భరహితంగా మెజారిటీని ఉపయోగిస్తున్నాయని ఆరోపణను ఎత్తిచూపుతూ ఆయనిలా అన్నారు. "కొంచెంసేపు యిది నిజమే మా చిన్నదేశాలు యీ అధికారాన్ని సంపాదించుకున్నారనికూడా మెజారిటీ ఉపయోగిస్తు మెజారిటీతో జనరల్ అసెంబ్లీలో ఆమోదించే తీర్మానాలన్నీ మైనారిటీ పై అధికపలితంగా అమలుపరచ బడకుండానే వున్నాయి మాకు ఓట్లు వున్నాయి. అయితే వారికి అధికారం వున్నది

ప్రపంచంలో ఆర్థిక మెజారిటీ, పశ్చిమ ప్రాతినిధ్యం వహించేసభ్యదేశాల అభీష్టాన్ని తిరస్కరించే దీటో అనే అధికారం భద్రతా సంఘంలో మీకు వున్నది

ఇటువంటి తరహా ప్రభుత్వాన్నుమే అమెరికా వార్తా మీడియాలో కూడా వున్నది సనేదో అమెరికా వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలనుకోవటంలేదు. మోనిహాన్ తృతీయ ప్రపంచ దేశాలలో ప్రజాతంత్ర పద్ధతి వ్యవస్థపై అనవసరంగా నోరు పారేసుకున్నప్పటికి అలా వ్యవహరించటం నా అభిమతం కాదు.

జనరల్ అసెంబ్లీలో మేజారిటీ అభిప్రాయం వ్యక్తంకాకుండా కరోధించేందుకు అమెరికా వంటి అగ్రరాజ్యాలు వరోక్ష వీటోలను ఉపయోగిస్తున్నాయి అటువంటి పరోక్ష వీటోలలో "సకాభిప్రాయం" అనే దొకటి, మరొకటి ఓటింగ్ లేకుండా ఆమోదించటం అనేది" అంటూ గే ప్రధాన సమస్యలకు సంబంధించి ఐక్యరాజ్యసమితిని సంప్రదించకుండానే వ్యవహరించటం జరుగుతుంది

ఐక్యరాజ్య సమితితో సంప్రతించకుండా వ్యవహరించే ధోరణి అపలు ప్రపంచసంస్థవూనాదంతనేకదిలించివేస్తుంది. ఈ సందర్భంగా బయట్నాం సమస్యను ప్రస్తావించ వచ్చును ఈ సమస్యపై ద్వివిధ ఒప్పందం అమెరికాను ఎక్కడికి వకు తీసుకు వెళ్ళిందో గుర్తు చేయాలను కుంటున్నాను.

ఐక్యరాజ్యసమితిసుండి ఉపసంహరించుకుంటామని అమెరికా బెదిరిస్తున్నది ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంతో ప్రత్యక్షంగా సంబంధంగల 35 వేల మంది కేవలం 18 ఎకరాల విస్తీర్ణంగల స్థలాన్నిమాత్రమే ఆక్రమించుకున్నారు. వస్తువులు మినహాయింపు క్రింద దౌత్యప్రతినిధి వర్గాలకు కేవలం 1 9 లక్షల డాలర్లు మాత్రమే లభిస్తుండగా వాటి న్యూయార్కు ఖజానాలో 20.0 లక్షల డాలర్లు పోస్తున్నారు

అనేక దేశాల వార్షిక బడ్జెట్‌లకన్నా 2000 లక్షల డాలర్లు చాలా తక్కువే. ఇటువంటి అధాయం మాకు కూడా యిస్తామని హామీవుంటే మా దేశాన్ని అంతర్జాతీయ ప్రాంతంగా ప్రకటించేందుకు సిద్ధంగా వున్నాం" అని రాంపాల్ సవాల్ చేశారు.

సభలు-సమావేశాలు

వరంగల్ పట్టణ కమ్యూనిస్టు సమితి అత్యవసర సమావేశం ఈనెల 18 వ తేదీన ఉదయం 9 గంటలకు దేశాయిపేటరోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

ఏలూరు తాలూకా పీసుపాలెంలో ఈ నెల 21 వ మధ్యాహ్నం 2 గంటలకు 20 అంశాల కార్యక్రమంపై హైస్కూల్లో ఎలిమెంటరీ స్కూళ్ళ ఉపాధ్యాయుల సదస్సు జరుగుతుంది ఈ సదస్సుకు సమితి అధ్యక్షులు శ్రీ వట్టి బంగారయ్య, ఎ పి టి యు కార్యదర్శి శ్రీ పి శ్రీరామమూర్తి, ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజు హాజరవుతారు.

ఏలూరు తాలూకా టీచర్స్ గిల్డు జనరల్ బాడీ సమావేశం ఈ నెల 21 మధ్యాహ్నం 12 గంటలకు ఫీపుపాలెంలో జరుగుతుంది. సమావేశానికి ఎ. పి. టి. యు కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి హాజరవుతారు.

మెక్సికో మహిళా మహాసభ నివేదిక ఆమోదం

ఐ.రా.స జనరల్ అసెంబ్లీచే

ఐ. రా. స డిసెంబరు 16

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా మెక్సికోలో జరిగిన ప్రపంచ మహిళా మహాసభ నిర్ణయాలను, ఆ మహాసభ రూపొందించిన కార్యాచరణ ఎజండాన్ని ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ నేడు ఆమోదించింది

మహాసభ నివేదికను 107-1 ఓట్లతో జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. ఓటింగ్ సమయంలో 2. దేశాలు గైరు హాజరయ్యాయి

వచ్చే 10 సంవత్సరాలను "ఐ రా స. మహిళా దశాబ్దంగా" పాటించాలని, మెక్సికో నిర్ణయాల అమలును నిర్దేశించేందుకు 1980 లో అంతర్జాతీయ మహిళలు నిర్వహించాలని జనరల్ అసెంబ్లీ నిర్ణయించింది.

మెక్సికో మహాసభ తీసుకున్న అనేక ఇతర నిర్ణయాలను కూడా జనరల్ అసెంబ్లీ ఆమోదించింది

యూదు దురహంకారాన్ని జాతిదురహంకారంతో సమానంగా పరిగణిస్తూ కొన్ని రాజ్యాలు ప్రయోజనాలకోసం మెక్సికో మహాసభ తీర్మానాన్ని ఆమోదించిందని పేర్కొంటూ ప్రధాన తీర్మానానికి వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ఓటు చేసింది.

ఆక్రమిత ప్రాంతాలలో ఇజ్రాయిల్ ఉల్లంఘనలు

అరబ్బుల తీవ్ర నిరసన మధ్య అరబ్ ఆక్రమిత ప్రాంతాలలో ఇజ్రాయిల్ మానవ హక్కులను ఉల్లంఘటంపై దర్యాప్తు జరపిన ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కమిటి నివేదికను ఐ. రా. స జనరల్ అసెంబ్లీ గత రాత్రి ఆమోదించింది.

ఈ కమిటి కార్యకలాపాలకు సంబంధించిన నలుగు తీర్మానాలను అసెంబ్లీ ఆమోదించింది.

ప్రధాన తీర్మానాన్ని 87-72 ఓట్లతో ఆమోదించింది. ఓటింగ్ సమయంలో 26 దేశాలు గైరుహాజరయ్యాయి.

గుజరాత్ కాంగ్రెస్ వాదులపై దాడులు

హితేంద్రదేశాయ్ ప్రకటన

అహమ్మదాబాద్, డిసెంబరు 16

జనతాసంఘటన అనుయాయులు రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కాంగ్రెస్ వాదులపై బెదిరింపులకు, దాడులకు పాల్పడుతున్నారని గుజరాత్ పి సి సి అధ్యక్షులు శ్రీ హితేంద్రదేశాయ్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ దాడులకు సంబంధించి వివిధ జిల్లాలలో పార్టీ కార్యకర్తలనుండి తనకు టెలిగ్రామ్‌లు అందాయని చెప్పారు.

ఈ ఘటనల గురించి రాష్ట్ర పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు తెలియచేయటం జరిగిందన్నారు.

ఎందాయతి ఎన్నికల ప్రచారం సందర్భంగా ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలు హత్యచేయబడ్డారు అనేక మంది గాయపడ్డారు

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి లేకుండా పోవటం గురించి కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళాలని కన్న ఇక్కడ ప్రధాన కార్యాలయంతో ప్రత్యక్షంగా సంబంధంగల 35 వేల మంది కేవలం 18 ఎకరాల విస్తీర్ణంగల స్థలాన్నిమాత్రమే ఆక్రమించుకున్నారు. వస్తువుల మినహాయింపు క్రింద దౌత్యప్రతినిధి వర్గాలకు కేవలం 1 9 లక్షల డాలర్లు మాత్రమే లభిస్తుండగా వాటి న్యూయార్కు ఖజానాలో 20.0 లక్షల డాలర్లు పోస్తున్నారు

అనేక దేశాల వార్షిక బడ్జెట్‌లకన్నా 2000 లక్షల డాలర్లు చాలా తక్కువే. ఇటువంటి అధాయం మాకు కూడా యిస్తామని హామీవుంటే మా దేశాన్ని అంతర్జాతీయ ప్రాంతంగా ప్రకటించేందుకు సిద్ధంగా వున్నాం" అని రాంపాల్ సవాల్ చేశారు.

గాంధీజీ హత్యకు కుట్ర సమాచారం కేత్కర్‌కు ముందే తెలుసు

పూనా కోర్టులో శ్రీ ప్రభాకర్ గోఖలే స్వాక్ష్యం

పూనా, డిసెంబరు 15

మహాత్మా గాంధీ హత్య పథకం గురించి కుట్రదారులలో ఒకరైనదిగంబర్‌ధాడ్గేద్వారా తనకు ముందేతెలిసిందని 1964 సంవత్సరం 12 వ పూనాలో జరిగిన ఒక సమావేశంలో స్థానిక మాజీ పత్రిక మాజీ సంపాదకులు శ్రీ జి. వి. కేత్కర్ చెప్పారు.

1948 జనవరి 20 న న్యూఢిల్లీలో మదన్‌లాల్ పాహ్వా అనే వ్యక్తి బాంబు ప్రేలుడు జరిపాక యీ విషయం తనకు తెలిసిందని ఆ సమావేశంలో ఆయన చెప్పారు.

ఆ సమావేశ వార్త సేకరణకు విలేకరిగా వెళిన టూంబాయి నుండి వెలువడే "లోక్‌సత్తా" మరాఠీ దినపత్రిక విలేకరి శ్రీ ప్రభాకర్ గోఖలే నేడు గాంధీజీ హత్యపై సాక్ష్యం జరుపుతున్న కోర్టులో పై విషయాన్ని ప్రకటించారు అప్పుడు పూనాలో విలేకరిగా పని చేస్తున్న శ్రీ గోఖలే ప్రస్తుతం ఢిల్లీలో విలేకరిగా పని చేస్తున్నారు.

కేత్కర్ ప్రసంగం గురించి 1964 సంవత్సరం 13 న ఇండియన్ ఎక్స్‌ప్రెస్, లోక్‌సత్తా పత్రికలు ప్రకటించిన వార్తపై 1964 సంవత్సరం 24 న పార్లమెంటులో తీవ్రమైన చర్చ జరిగింది ఈ కుట్రగురించి కేత్కర్‌కు ముందుగా తెలియో లేదో అనే విషయాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం కపూర్ కమిషన్‌ను నియమించింది.

19 8 జనవరి 30 న గాంధీజీ హత్యకు సంబంధించిన సమాచారాన్ని కేత్కర్ రహస్యంగా పూనాలోనున్న అరోపణపై ఇక్కడి ఫస్టుక్లాస్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆర్. వి. యన్. దేవ్ కోర్టులో విచారణ జరుగుతున్నది.

ఈ సమావేశానికి తానొక్కడినే విలేకరిగా హాజరయ్యానని క్రాస్ పరీక్షలో శ్రీ గోఖలే చెప్పారు.

గాంధీజీ కుటుంబీకులలో జీవించి వున్నవారు, శ్రీ గోపాల్ గాడ్సే విముక్తకార్మికులు కుదుటైన సందర్భంగా జరిగిన ఈ సమావేశానికి కేత్కర్ అధ్యక్షతవహించారని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో గాంధీజీ హత్య కుట్ర గురించి కేత్కర్ వివరించాడు. గాంధీజీ హత్యకు కొలది వారాలముందుగా గాంధీజీని హత్యచేసిన నాథూరామ్ గాడ్సే హత్యచేయవలసిన విధానం గురించి ఇందువల్ల ఉత్పన్నమయ్యే రాజకీయ నాటకీయ పరిణామాల గురించి తనతో చర్చించాడని ఆ సమావేశంలో కేత్కర్ వెల్లడించినట్లు శ్రీ గోఖలే తెలిపారు

గాంధీజీ హత్య చేయవద్దని నేను గాడ్సేకు చెప్పాను గాంధీజీ హత్యను నేను వ్యతిరేకిస్తున్నానని గమనించిన గాడ్సే ఈ విషయాన్ని నాతో తమాషాగా చర్చించలేదు అని కేత్కర్ ఆ సమావేశంలో చెప్పినట్లు శ్రీగోఖలే తెలిపారు.

పి. జి. కేంద్రాలు

(1వ పేజీ తరువాయి)

పూర్తి స్వతంత్ర విద్యాలయంగా అభివృద్ధి పరిచేందుకు నిధుల విషయమై రాష్ట్ర ప్రభుత్వం తాబాయికు ఇవ్వడానికి సిద్ధంగా వున్నట్లు కూడా తాను కమిటీ సభ్యులకు తెలిపానని ముఖ్యమంత్రి తెలిపారు

ఇప్పటికే ఈ కేంద్రాలకు ఒక్కొక్క దానికి భవనాల నిమిత్తం రు. 40 లక్షల చొప్పున కేటాయించామని, స్థలాల సేకరణ స్వాధీనపరుచుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు

ప్రతి విశ్వ విద్యాలయానికి ప్రారంభ దశలో అవసరమయ్యే నాన్ రికరింగ్ ఖర్చుల నిమిత్తం దాదాపు రు. 2/కోట్లు చొప్పున రాష్ట్రం యివ్వవలసివుంటుందని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఈ డిప్యుటేషన్ కల్లా యివ్వడానికి తాను సిద్ధమేనని అయితే యు జి సి తాను యివ్వవలసిన దానిని కూడ యిచ్చినపుడే పూర్తి స్వతంత్ర విద్యాలయాలుగా ఆ రెండు కేంద్రాలను ప్రారంభించటం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు

ప్రతి సంవత్సరం ఒక్కొక్క విశ్వ విద్యాలయానికి రూ 25 లక్షల చొప్పున నాన్ రికరింగ్ ఖర్చులను కూడా రాష్ట్రం భరించవలసి వస్తుందని ఆయన అన్నారు

విద్యానిపుణుల కమిటీ అధ్యక్షుని వివరణ

గుంటూరు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని పూర్తి విశ్వవిద్యాలయంగా అభివృద్ధిపరిచే విషయమై తమ అధ్యయన నివేదికను ఈ నెలాఖరులో సమర్పిస్తామని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యానిపుణుల కమిటి అధ్యక్షులు శ్రీ సంతప్ప నేడు విలేకరులకు చెప్పారు

ఈ కమిటి సభ్యులు నేడు దిలీకుష్ గెస్టుహౌస్‌లో సమావేశమైన అనంతర మధ్యాహ్నం తిని కలుసుకొన్నారు

13 మంది సభ్యులున్న ఈ కమిటి రేపు దయలుదేరి గుంటూరు వెళ్తున్నది అక్కడి భౌతికంగావున్న ఎంపికలు, యూనివర్సిటీగా అభివృద్ధి పరచడానికిగల అవకాశాలూ అన్నీ అధ్యయనం చేస్తారు.

ఈ సెలాఖరులోగా ఈ కమిటి నివేదిక సమర్పించవలసివుంది.

సమావేశానికి యు జి. సి కార్యదర్శి శ్రీ ఆర్. కె. ధాబా కూడ హాజరయ్యారు

శ్రీ ధాబా పత్రికలవారితో మాట్లాడుతూ కొత్త విశ్వవిద్యాలయ ఏర్పాటుకు తాము వ్యతిరేకంకాదని అన్నారు

ఏ ప్రాంతంలోనైనా, ప్రదేశంలోనైనా విజయం అవసరమైనప్పుడు అక్కడ యూనివర్సిటీలు తెరవడానికి తాము ఎలాంటి అవరోధాలు కలిగించబోమని శ్రీధాబా అన్నారు

అయితే మరీ ఎక్కువ యూనివర్సిటీలు ఏర్పడి పోవడం అందరూ ఒకే విధమైన కోర్సులు నిర్వహించడానికి మాత్రం తాము ప్రకటించలేమని శ్రీ ధాబా తెలిపారు.

13 మంది సభ్యులున్న ఈ కమిటికి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి యస్. శాస్త్రి కన్వీనరుగా వుంటారు. కమిటీలో ఆంధ్ర వెంకటేశ్వర సాంకేతిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌లు గుంటూరు పి. జి సెంటర్ ప్రిన్సిపాలు, ఇంకా పలువురు విద్యావేత్తలు, విద్యా నిపుణులు వున్నారు.

నాగారంలో యువజనోత్సవాలు

నాగారం, డిసెంబరు 16

నాగారం తాలూకా నాగారం గ్రామంలో ఈనెల 17, 18, 19 తేదీల్లో గ్రామ యువజన సమాఖ్య ఆధ్వర్యాన పార్టీ స్వర్ణోత్సవం సందర్భంగా యువజనోత్సవాలు జరుగుతాయి.

ఇండియన్ ఎయిర్‌లైన్స్

మీ సేవ చేసే నిమిత్తం 1975 డిసెంబరు 15వ తేదీ నుంచి మా హైదరాబాదు బుకింగ్ ఆఫీసును విశాలమైన కొత్త భవనానికి మారుస్తున్నాము.

మా కొత్త చిరునామా:

నిజాం క్లబ్ ప్రెమిసెస్
నం. 6, సైఫాబాద్
('రవీంద్రభారతి'కి ఎదుట)
హైదరాబాదు-500 004

మా ట

ఉమ్మడి మార్కెట్టుతో వాణిజ్య విస్తరణకై భారత్ ప్రతిపాదన

ఫ్రాన్స్ విదేశీ వాణిజ్య మంత్రి హర్షం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

ఫ్రాన్స్, యూరప్ ఉమ్మడి మార్కెటు దేశాలతో వాణిజ్యం, ఆర్థిక సహకార విస్తరణకై భారతదేశం చేసినవివిధ ప్రతిపాదనలవల్ల, భారతదేశంలో పెట్టుబడి పెట్టనున్న ఫ్రాన్సు విదేశీ వాణిజ్య మంత్రి లోయిస్ పెగాడ్, భారత వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి. పి. చట్టోపాధ్యాయతో 45 నిముషాలపాటు జరిపిన చర్చలలో హర్షం ప్రకటించారు.

ఎస్తున్నతంవున్న భారతదేశం ఎగుమతి కమిషన్ హోదాను, మంత్రివర్గ స్థాయికి పెంచవలసిందిగా చేసిన ప్రతిపాదన ఎవరూ లేవనెత్తలేదని ఫ్రాన్స్ ముఖ్యమంత్రి జాక్విస్ చిరాక్ వచ్చేనెలలో భారత్‌కు రానున్న సందర్భంగా చర్చించడం జరుగుతుందని అయన తెలిపారు.

తృతీయ ప్రపంచ దేశాలన్నీ, ప్రత్యేకించి మూడవ ఎక్కువగా లభించే సంపదలున్న దేశాలలో భారతదేశ మానవ శక్తి, వరికారులు, ఫ్రాన్స్ ఆర్థికసహాయం, సాంకేతిక నైపుణ్యంతో సంయుక్తంగా పరిశ్రమలు నెలకొల్పాలనే ప్రతిపాదనపట్లకూడా పెగాడ్ హర్షం ప్రకటించారు.

అంతకుముందు విదేశాంగమంత్రిత్వశాఖ విదాన విస్తరణకమిటీ చైర్మన్ శ్రీ జి. పార్థసారథితో పెంపొందుతున్న భారత-ఫ్రెంచి సంబంధాలకు సంబంధించిన వివిధ అంశాలు, ఫ్రెంచి ప్రధాని భారత పర్యటన వత్తకాల పైన గంటసేపు పెగాడ్ చర్చలు జరిపారు.

ఇందిరా పంక్షోభం వల్ల తీవ్రంగా దెబ్బతిన్న భారత్ వంటి దేశాల సమస్యల విషయంలో ఫ్రాన్స్ ప్రత్యేక శ్రద్ధి ప్రదర్శించాలని మన చర్చలలో ప్రొఫెసర్ చట్టోపాధ్యాయ కృజ్ఞప్తి చేశారు.

వంద్నన్న దేశాలు సహాయ పడేందుకు గాను పారిస్‌లో భారత దేశం తనవాణిజ్యాన్ని విస్తృత పరచేందుకు సిద్ధంగా వుందనీ, దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఫ్రాన్స్ ఇక్కడ ఎక్కిగమలకు, భారత దేశం ఇనుప ఖనిజం సరఫరా చేయడానికి కేటాయిస్తుందనీ, అయితే జపాన్, ఇరాన్‌లకు ఏ షరతులపై ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేస్తున్నామో అవే షరతులపై ఫ్రాన్స్‌కూడా ఎగుమతి చేస్తామనీ చట్టోపాధ్యాయ చెప్పారు.

భారత, ఈజిప్టుల చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

భారత, ఈజిప్టుల మధ్య నేడక్కడ వాణిజ్య చర్చలు ప్రారంభమయ్యాయి.

చర్చల్లో ఈజిప్టు ప్రతినిధివర్గానికి విదేశీ వాణిజ్యశాఖ సహాయ కార్యదర్శి మంత్రి, భారతప్రతినిధివర్గానికి విదేశీ వాణిజ్యశాఖ కార్యదర్శి పి. వి. అలెగ్జాండర్ నాయకత్వం వహించారు.

శ్రీ పి. వి. అలెగ్జాండర్ ఈజిప్టు ప్రతినిధివర్గానికి స్వాగతం పలుకుతూ ఉభయ దేశాల మధ్య చాలా కాలంగా ఉంటున్న స్నేహ సంబంధాల దృష్ట్యా వాణిజ్యాన్ని విస్తృత పర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈజిప్టు భారత ప్రతినిధి వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాసున్న సంవత్సరాలలో రెండు దేశాల మధ్య వాణిజ్యం జరిగినవనిన పద్ధతిని ఉభయవర్గాలు సమీక్షించాలన్నారు.

రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా త్రిపాఠి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

రైల్వేమంత్రిశ్రీకమలాపతిత్రిపాఠి రాజకీయ వ్యవహారాల కేంద్ర మంత్రివర్గ కమిటీ సభ్యులుగా నియమించబడినట్లు తెలుస్తున్నది.

ఇళ్ల స్థలాలకు పట్టాలు

పెద్దాపురం డివిజన్‌లో

పిఠాపురం, డిసెంబర్ 16

పెద్దాపురం డివిజన్‌లోని నాలుగు తాలూకాలలోనూ హరిజనులకు నివాస పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇటీవల మంజూరు చేశారు.

డివిజనల్ కలెక్టర్ శ్రీ ఎం. శ్రీరామమూర్తి పట్టాలు మంజూరు చేశారు.

దాపురం తాలూకాలో 782 మందికి 20-65 యకరాలు, పత్తిపాడు తాలూకాలో 876 మందికి 22-63 యకరాలు, తుని తాలూకాలో 438 మందికి 7 49 ఎకరాలు, ఎల్లవరం తాలూకాలో 280 మందికి 13 ఎకరాలు ఇళ్ల స్థలాలకై కేటాయించి పట్టాలిచ్చారు.

భూములు పంపిణీ

ఇంకా పెద్దాపురం తాలూకాలో 89 మందికి 61 ఎకరాలు పైగా, పత్తిపాడు తాలూకాలో 130 మందికి 156 ఎకరాలకు పైగా, తుని తాలూకాలో 123 మందికి 78 ఎకరాలకు పైగా ఎల్లవరం తాలూకాలో 180 మందికి వ్యవసాయ భూములకు పట్టాలిచ్చారు.

3886 మంది బొగ్గు దొంగల అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

లోకో బొగ్గు దొంగతనాలకు సంబంధించి 3 1 మంది రైల్వేఉద్యోగులతోసహా 3886 మందిని అరెస్టు చేశారు.

బొగ్గు పొదుపుకై 100 రోజుల కార్యక్రమంలో భాగంగా రైల్వేలు తీసుకున్న ఈ చర్యలో అరెస్టుఅయిన వారిలో పెద్ద ఎత్తున బొగ్గు స్వాధీనం చేసుకున్నారు.

లోకో షెడ్‌లలో బొగ్గు దొంగతనాన్ని నిరోధించే దుకు 1975 సెప్టెంబర్ 1 న ఈ కార్యక్రమం ప్రారంభించారని అధికార ప్రకటన తెలిపింది. దీనికింద 7వేల దాడులు జరిపారు.

గ్రామీణ సమస్యలపై పత్రికల పాత్ర

కేంద్రమంత్రి వివరణ

అహమ్మదాబాదు, డిసెంబరు 15

దేశంలోని ప్రచార సాధనాలు గ్రామీణ ప్రజల సమస్యలను ప్రతిబింబించవలసిన అవసరముకలదని కేంద్ర సమాచార, ప్రసార శాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు వక్కాణించారు.

గుజరాత్ విశ్వవిద్యాలయం, సామాజిక పి. వి. డి అట్టు కళాశాల సంయుక్తంగా ఏర్పాటుచేసిన "ప్రసార పాదనాలు-జాతీయ లక్ష్యాలు" అన్న అంశంపై ప్రసంగిస్తూ వార్తాపత్రికలు పట్టణ ప్రాంతాలలో కేంద్రీకరించబడివుండటంవల్ల, వాటి యూహమాత్య పద్ధతుల మూలంగాను సామాజిక మార్పులలో అవి ప్రముఖ పాత్ర నిర్వహించలేకపోయాయని తెలిపారు.

దేశంలోని అమాయక ప్రజలను విద్యావంతులను చెయ్యడంలో పత్రికలు ప్రధాన పాత్ర నిర్వహించాయని అయన తెలిపారు,

షెడ్యూల్డు జాతుల సలహా మండలులు

న్యూఢిల్లీ డిసెంబరు 15

రాజ్యాంగంలోని 5 వ షెడ్యూలు క్రింద షెడ్యూల్డు ప్రాంతాలున్న అన్ని రాష్ట్రాలలో షెడ్యూల్డు జాతుల సలహామండలులుఏర్పాటు చేయబడినట్లు నేడు పార్లమెంటులోఒక అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా బీహారు, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో షెడ్యూల్డు ప్రాంతాలున్నాయి.

హిమాచల్ ప్రదేశ్‌లో 6 షెడ్యూల్డుప్రాంతాలను ప్రతిపాదించి యింకా గుర్తించలేదు.

అస్సాం, మేఘాలయ రాష్ట్రాలలో జిల్లా సలహా మండలులను ఏర్పాటు చేస్తారు.

ఒక్కొక్క మండలిలో 24 మంది సభ్యులు వుంటారు. రాష్ట్రస్థాయి షెడ్యూల్డు జాతుల సలహామండలిలో కూడా 24 మంది సభ్యులు వుంటారు.

ఈ మండలులు షెడ్యూలు జాతి అభివృద్ధి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు అందజేస్తాయి

రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 15

బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవ సందర్భంగా మార్షలా విన్యాసాలు, అధ్యక్షుడి ఆజా సాదత్ మహమ్మద్ సయీంకు రాష్ట్రపతి ఎక్వర్డీన్ అలి అహ్మద్ నేడు అభినందన సందేశం పంపారు

"బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భాన, ఈ సంతోష సమయాన, భారత ప్రభుత్వం, ప్రజల తరఫున మీకూ, మీ ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ప్రజలకూ హృదయపూర్వక శుభాకాంక్షలు పంపుతున్నాను..."

సోషలిస్టు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం

మాస్కో, డిసెంబరు 15

సోవియట్ యూనియన్, బల్గేరియా హంగరీ, తూర్పుజర్మనీ, పోలెండ్ చెకోస్లావేకియా అనే సోషలిస్టు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం నేడు మాస్కోలో ప్రారంభమైందని టాస్ తెలిపింది.

ప్రజా ప్రతినిధులకు అధికారం బదిలీ

తన లక్ష్యమని బంగ్లాదేశ్ అధ్యక్షుని ప్రకటన

ఢాకా, డిసెంబర్ 15

బంగ్లాదేశ్‌లో శాంతి భద్రతల ఎరిస్థితిని మెరుగు పరచి, స్వేచ్ఛగా, స్వతంత్రంగా పార్లమెంటరీ సార్వభౌమత్వ, తీర్మానాలలోనున్నకోవిధిని ప్రజా ప్రతినిధులకు అప్పగించడమే తన లక్ష్యమని బంగ్లాదేశ్ అధ్యక్షుడు జనరల్ ఎ. యం సయీం నేడిక్కడి చెప్పినట్లు బి.యస్.యస్ తెలిపింది.

ఆ లక్ష్యం సాధనకే గత కొద్ది వారాల్లో తన ప్రభుత్వం ఎరిపాలనలో కొన్ని వాస్తవమయిన విర్ణయాలు చేసిందని చెప్పారు.

పట్టు విరుద్ధంగా దాచిపెట్టుకున్న ఆయుధాల స్వాధీనానికి మార్షల్‌లా క్రింద విస్తృత స్థాయిలో, అధ్యమాన్ని కొనసాగించినట్లు తెలియచేశారు.

బంగ్లాదేశ్ అలీన విదేశాంగ విధానానికే నమ్మకంగా కట్టుబడి వుంటోందనీ, తన ఆశలు, ఆకాంక్షలు శాంతియ ప్రపంచ దేశాల ఆశయాలతో పూర్తి సారూప్యతకలిగివున్నాయనీ తెలిపారు.

అరబ్బు దేశాలు కొనసాగిస్తున్న న్యాయమైన పోరాటానికి బంగ్లాదేశ్ పూర్తి సహకారం, సంపూర్ణ తెలియజేస్తోందని అయన పునరుద్ఘాటించారు.

ఉపఖండంలోని, అగ్నేయాసియా దేశాలతో స్నేహ సంబంధాలను పటిష్టపరంగా చేసుకోడానికే కృషి చేస్తున్నామనీ చెప్పారు.

అంగోలాలో పోరాట విరమణకు విజ్ఞప్తి

నైరోబీ, డిసెంబరు 15

అంగోలాలో మరింత పోరాటం కొనసాగిస్తున్న జాతీయ విముక్తి ఉద్యమ సంస్థలు కాల్పుల విరమణ పాటించాలని జాంబియా, కెన్యాలు నేడొక సంయుక్త ప్రకటనలో కోరాయి.

జాంబియా అధ్యక్షుడు కెనెత్ కౌండా కెన్యా అధ్యక్షుని సందర్శించిన సందర్భంగా సంయుక్త ప్రకటన విడుదల చేశారు

"జాతీయ ఐక్య ప్రభుత్వాన్ని" ఏర్పాటు చేయాలని అందుకోసం మూడు జాతీయ విముక్తి ఉద్యమ సంస్థలు సంయుక్తకృషి ప్రారంభించాలని ప్రకటనలో కోరారు.

ఇరాన్‌కు 10 వేల టన్నుల అరటిపండ్ల ఎగుమతి

బొంబాయి, డిసెంబరు 15

రు 2 కోట్ల విలువగల 10 వేల టన్నుల అరటిపండ్లను బారల్ ఇరాన్‌కు ఎగుమతి చేస్తుందని భారత అరటిపండ్ల, పళ్ళ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.సి శంకరనారాయణన్ నేడిక్కడి ఎత్తికా సమావేశంలో తెలిపారు

ప్రత్యేక నౌకలలో ఈ పండ్లను తీసుకు వెళ్ళడం జరుగుతుందని, 6 నెలలపాటు ఒక జహాజు నౌకను యీ సంస్థ బాడుగకు తీసుకున్నదనిఆయన చెప్పారు

భారత షిప్పింగ్ కార్పొరేషన్‌నులోడింగ్ కార్యక్రమాలు, బాడుగ తదితర విషయాలను చూచేందుకుగాను షిప్పింగ్ ఏజెంటుగా నియమించడం జరిగిందని ప్రస్తుతం అనౌక ప్రకటనుగా 1000 టన్నుల అంటి పండను బందేర్ షాపూర్ రేవుకు తీసుకు వెళ్ళేందుకు గాను బొంబాయి రేవులో లోడును నింపుకుంటున్నదని ఆయన చెప్పారు.

కేంద్రం ఆధ్వర్యాన 5 రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

గోదావరి నదీజలాల వివాదంపై ఒప్పందం దృష్ట్యా

న్యూఢిల్లీ, డిసెంబరు 15

గోదావరి నది జలాల వినియోగంపై ఒప్పందానికి రావడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం వచ్చే ఒకవారం లోపు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది

కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరవుతారు.

న్యూఢిల్లీలో జులై 19 వ తేదీన జరిగిన సర్కారియా ముఖ్యమంత్రుల సంయుక్త సమావేశానంతరం, పలువురు రాష్ట్రాల మధ్య నేడు వేరుగా జరిగిన చర్చలకు ఒప్పందం అను పరిణామంలోకి తీసుకుని, ఒక స్థూలమైన ఒప్పందం చేసుకోడానికి వీలుగా యీ సమావేశం ఏర్పాటుచెయ్యబడింది.

జులై సమావేశం జరిగిన తర్వాత, నదీ జలాల వినియోగంపై ఆంధ్ర-కర్ణాటక, మహారాష్ట్ర-ఆంధ్ర, మధ్యప్రదేశ్-ఆంధ్ర మధ్యప్రదేశ్-ఒరిస్సా ముఖ్యమంత్రుల మధ్య చాలా కాలం ఒప్పందాలు కుదిరాయి ఈ ఒప్పందాల వల్ల కొన్ని నదీజలాల ప్రాజెక్టుల నిర్మాణానికి అవకాశాలు ఏర్పడ్డాయి ఈ వారంలో జరిగే వినియోగ సమావేశంలో పైన పేర్కొన్న ఒప్పందాలన్నీ చర్చకు వస్తాయని భావించబడుతోంది.

చర్చకొరకుంగావున్న విషయాలను పరిష్కరించుకోవాలని జులై సమావేశంలోముఖ్య మంత్రులందరూ ఆతురత వ్యక్తంచేసినందు వల్ల, ఆ తాత్కాలిక ఒప్పందాలు కుదిరాయని జగ్‌జీవన్‌రాం తెలిపారు.

పోలవరం ప్రాజెక్టు ఎగువన గోదావరి జలాల సంపత్తిపై పలువిధ రాష్ట్రాల మధ్య ప్రధానమైన విభేదాలు వున్నాయి పోలవరం ప్రాజెక్టు ఎత్తును గురించి కూడా అభిప్రాయభేదాలు వున్నాయి. అయినప్పటికీ పలువిధ రాష్ట్రాల మధ్య కుదిరిన తాత్కాలిక ఒప్పందాలు పటిష్టంగా వైన తెలిపిన విభేదాలు గణనీయంగా తగ్గిపోయాయి.

ట్రిబ్యునల్ అవార్డుకు అనుగుణంగా కొన్ని ప్రాజెక్టులనైనా నిర్మించుకోడానికి వీలుగా అంగీకారం కుదిర్చే లక్ష్యంతోశుక్రవారం జరగనున్న సమావేశం ఏర్పాటు చెయ్యబడింది.

బి.పి.సి.సి నుంచి శాంతిపటేల్ బహిష్కరణ

బొంబాయి, డిసెంబరు 15

"పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకుగాను బొంబాయి మాజీ మేయర్ దాదా శాంతిపటేల్‌ను బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పార్టీ నుండి 6 సంవత్సరాల వాటు బహిష్కరించింది.

శ్రీ పటేల్ ఇంతకుముందే పార్టీ నుండి సస్పెండ్ చేయబడ్డారు. పార్టీ నాయకుల ఆదేశానుసారం అయనపై విచారణ జరుగుతున్నది.

కాలేజీ టీచర్లకు యు.జి.సి.స్కేళ్ళు

మహారాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

బొంబాయి డిసెంబరు 15

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సిఫార్సు చేసిన వేతన స్కేళ్ళను మహారాష్ట్ర ప్రభుత్వంఆమోదించినట్లు నేడిక్కడ విడుదలచేసిన ఒక అధికార పత్రికాప్రకటన తెలుపుతోంది.

దీని ఫలితంగా, యు.జి.సి. లేక దానికి సంబంధించిన యూనివర్సిటీ నిర్ణయించిన అర్హతలు గల టీచర్లకు ఈ కొత్త స్కేళ్ళు వర్తిస్తాయి

డిసెంబరు 31 తుది గడువు

గుప్త సంపదల ప్రకటనకు

విజయవాడ, డిసెంబరు 15

గుప్త అదాయం, సంపద స్వచ్ఛంద ప్రకటన ఆర్డినెన్సు మేరకు ఇన్‌కంటాక్సు కమిషనర్‌లు ఎదుట గుప్త అదాయాల వివరాల దాఖలుకు 1975 డిసెంబరు 31 వ తేదీ తుది గడువు అని అదాయపు పన్నుశాఖ చీఫ్ రిలేషన్స్ అధికారి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గుప్త అదాయాలు, సంపద వున్న ప్రతి పౌరుడు మూడు సంవత్సరాలలోపున్నలనుగురించిన ఎటి దాఖలులేని సంతోషకరమైన స్వేచ్ఛాజీవితాన్ని ప్రారంభించేందుకు యివ్వబడిన యీ అవకాశాన్ని కోల్పోవద్దని అయన తెలిపారు.

1975 డిసెంబరు 31 వ తేదీ అదివారం నాడుకూడా హైదరాబాదు ఎన్. టి. ఆర్. ఎస్టేట్సులోని ఇన్‌కంటాక్సు కమిషనరుకార్యాలయం ఉదయం గం॥ 11.00నుండి రాయంత్రం గం॥ 5.00 వరకు తెరవబడివుంటుందనీ, గుప్త అదాయాల స్వచ్ఛంద ప్రకటనలను ఆరోజునకూడా తీసుకుంటారనీ ఆ ప్రకటనలో తెలియజేశారు.

150 మంది క్యాజువల్ పనివారి రిట్రెంచిమెంటు ధృవీకరిస్తూ తీర్పు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుచే

హైదరాబాదు, డిసెంబరు 15

దక్షిణ మధ్య రైల్వే సికిందరాబాదు, విజయవాడలో డివిజనల్ ఇంజనీర్ల వద్ద పని చేసే 150 మంది క్యాజువల్ పనివారి రిట్రెంచిమెంటును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు ధృవీకరించింది. వారు 1973 నవంబరులో రిట్రెంచి చేయబడ్డారు.

పారిశ్రామిక వివాద చట్టం ప్రకారం చట్టబద్ధమైన ఉద్యోగంలో చేరినవారినిమాత్రమే ముందు ఉద్యోగంనుండి రిట్రెంచ్‌మెంటు చెయ్యాలనే సూత్రాన్ని అవలంబించాలని రైల్వే కార్మికులు తమ పిటిషన్‌లో తెలియచేశారు డివిజన్‌వారీగా కార్మికుల జాబితాలు తయారుచేస్తే తామే సీనియర్లు అవుతామనీ, అందుచేత తమను రిట్రెంచి చేయడానికి వీలులేదని వారు తెలిపారు.

పారిశ్రామిక చట్టంక్రింద ఒక డివిజన్‌ను యూనిట్‌గా తీసుకోడానికి వీలులేదనీ, రిట్రెంచిమెంటు ఉత్తర్వులు యూనిట్ వారీ సీనియారిటి జాబితాల ప్రకారం జారీ చెయ్యబడ్డాయనీ, అందుచేత అవి చెల్లుబాటయనీ పిటిషన్ కౌంటర్ స్టేట్‌మెంట్ యిస్తే హిందీ కిషోరీ లాల్ కీర్తి పొందిగలరేమో!

సభా వేదిక సాంప్రదాయాలు సీనీ వేదికకు ఒప్పవు ఒప్పించాలని యిస్తే ఉరులకు పుల్లవిరుపులు తప్పవు. మంత్రిగారు సమాయ సుహృద్భావంగా అరల వెలుగులను ప్రసారంచేస్తూ మధ్యలో చెణుకులు వేశారు. ప్రయోజనాత్మక చిత్రాల గూర్చి ప్రసంగించారు. వేదికపైన దర్శకులు అసక్తితో విన్నారు. నేడ్సు, ఓడ్సు గల ఇద్దరు దర్శకులు వింగా యత్నిస్తే నాం పిలకంగా దు రాచారాలకు దర్శనం నటడం పెద్ద కష్టం కాదు విష్ణు వార్షిక చిత్రాల మాటలుంచి సమస్యలను ప్రతిబింబించ చేసినా తెలుగు పరిశ్రమ అలవాత్తి ధీమాగా వికలడగలదు.

వేదికపై జాలు చప్పుటలు అడినా, చిటపట చేప్పలుచేసినా అభిమానులకు అసంతృప్తి. అది గ్రహించిన కళాభిమాని అభిమానులనుఅవలీలగా అకట్టుకున్నారు కొందరిని "ఎసిప్" చేసింది. ఒక నటి హరికథ పాట పాడటం విశేషం.

తలిగాలిని తనిమాడని మహిళా మణులు అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో అందరినీ ఆశ్చర్య చకితులను చేస్తూవేలసంఖ్యలోవచ్చారు. మహిళా పోలీసులుమహిళలనుఅదుపుచేయలేకప్రక్కకు తప్పుకున్నారు. తెల్ల యూనిఫారములోని విద్యార్థినీ బాలంటిర్లు అంతకు ముందే తెల్ల జండా మాపేరు మహా పోలీసులు బొక్కం చేసుకున్నారు ఓ దశలో ఎటుణ పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి ప్రవేశించవలసి వచ్చింది.

పండల పరిస్థితివిట్టి అర్థపండ పోయినా లెవీమండి మనహోదంభాలంకోరింది.

కరెంటు విషయంలో విధించిన అదనపు చార్జీలన్నీ, రద్దు చేయాలని సమావేశం కోరింది.

బియ్యంధరలు పెంచకుండా, రైతులకు గిట్టుబాటుగా వుండేటట్లు ధాన్యం ధరలను పెంచి రైతులను ఆదుకోవాలని సమావేశం తీర్మానించింది.

జిల్లాలో యీ నెలాఖరులోగా రైతుసంఘ నభ్యర్థులకోటాలు పూర్తిచేయాలనీ, యింకా మరికొన్నిస్థానాలు ఖాళీగా చేశారు.

రైతాంగం సమస్యలపై జిల్లా కలెక్టరుకు మెమొరాండం అందచేశారు. జిల్లాకలెక్టరీనుకలుసుకొన్న రాయబారవర్గంలో జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ జి. ఎ. వేదనాథయ్య సహాయ కార్యదర్శి శ్రీ గునుపాటి రామచంద్రయ్య, ఎల్లంపాడు సర్పంచ్, పొతుమోపూర్ సర్పంచ్ తదితరులు వున్నారు.

ఇందుకోసమేనా ప్రజాస్వామ్యం

అధికారులు తెలియని తారల అభిమానులు

సినీ తారల అభిమానుల వెండితెరపై గలు, పట్టుచీరల జరీ అంచుల ధగధగలతో మూడురోజుల పాటు జరిగాయి. ప్రేక్షకుల అభిమానానికి, ఆసక్తికి హద్దులు లేవు చివరి రోజు ఉత్సవ వేడుకకు వేయి వగ్గాలు వేసినా సట్టులు తప్పిపోయాయి. అభిమానులను క్రమబద్ధంగా వుంచడానికి క్రమబద్ధంలేని వేదిక నుండి చిత్ర విచిత్ర ప్రకటనలు ప్రారంభమయాయి వాణిశ్రీ వాట వాడతారన్న ప్రకటనతో, కళాభి నేత్రిగానే గాక గాయనీమణిగా కూడ కాంచాలని అశించారు. సినీ కన్నీళ్ళతో హృదికి అన్నది అమె ఇది అచ్చు పొరపాటు, అసలు పాడవలసింది జమున అని మైక్‌లో విన్పించగానే ఎదురుచూశారు

భక్తి గీతానికి ప్రేక్షక భక్తులు భళి అన్నారు. వేదికపైన మహాదేవన్ చెతిలో అయుధద్దంగా తాళం వేశారు తెలుగుజనమునకు అవకాశాలు యిస్తే హిందీ కిషోరీ లాల్ కీర్తి పొందగలరేమో!

సభా వేదిక సాంప్రదాయాలు సినీ వేదికకు ఒప్పవు ఒప్పించాలని యిస్తే ఉరులకు పుల్లవిరుపులు తప్పవు. మంత్రిగారు సమాయ సుహృద్భావంగా అరల వెలుగులను ప్రసారంచేస్తూ మధ్యలో చెణుకులు వేశారు. ప్రయోజనాత్మక చిత్రాల గూర్చి ప్రసంగించారు. వేదికపైన దర్శకులు అసక్తితో విన్నారు. నేడ్సు, ఓడ్సు గల ఇద్దరు దర్శకులు వింగా యత్నిస్తే నాం పిలకంగా దు రాచారాలకు దర్శనం నటడం పెద్ద కష్టం కాదు విష్ణు వార్షిక చిత్రాల మాటలుంచి సమస్యలను ప్రతిబింబించ చేసినా తెలుగు పరిశ్రమ అలవాత్తి ధీమాగా వికలడగలదు.

వేదికపై జాలు చప్పుటలు అడినా, చిటపట చేప్పలుచేసినా అభిమానులకు అసంతృప్తి. అది గ్రహించిన కళాభిమాని అభిమానులనుఅవలీలగా అకట్టుకున్నారు కొందరిని "ఎసిప్" చేసింది. ఒక నటి హరికథ పాట పాడటం విశేషం.

తలిగాలిని తనిమాడని మహిళా మణులు అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో అందరినీ ఆశ్చర్య చకితులను చేస్తూవేలసంఖ్యలోవచ్చారు. మహిళా పోలీసులుమహిళలనుఅదుపుచేయలేకప్రక్కకు తప్పుకున్నారు. తెల్ల యూనిఫారములోని విద్యార్థినీ బాలంటిర్లు అంతకు ముందే తెల్ల జండా మాపేరు మహా పోలీసులు బొక్కం చేసుకున్నారు ఓ దశలో ఎటుణ పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి ప్రవేశించవలసి వచ్చింది.

పండల పరిస్థితివిట్టి అర్థపండ పోయినా లెవీమండి మనహోదంభాలంకోరింది.

కరెంటు విషయంలో విధించిన అదనపు చార్జీలన్నీ, రద్దు చేయాలని సమావేశం కోరింది.

బియ్యంధరలు పెంచకుండా, రైతులకు గిట్టుబాటుగా వుండేటట్లు ధాన్యం ధరలను పెంచి రైతులను ఆదుకోవాలని సమావేశం తీర్మానించింది.

జిల్లాలో యీ నెలాఖరులోగా రైతుసంఘ నభ్యర్థులకోటాలు పూర్తిచేయాలనీ, యింకా మరికొన్నిస్థానాలు ఖాళీగా చేశారు.

రైతాంగం సమస్యలపై జిల్లా కలెక్టరుకు మెమొరాండం అందచేశారు. జిల్లాకలెక్టరీనుకలుసుకొన్న రాయబారవర్గంలో జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ జి. ఎ. వేదనాథయ్య సహాయ కార్యదర్శి శ్రీ గునుపాటి రామచంద్రయ్య, ఎల్లంపాడు సర్పంచ్, పొతుమోపూర్ సర్పంచ్ తదితరులు వున్నారు.

క్రీడారంగం

మధ్యమండలంచే 138 పరుగులు

లెగళూరు, డిసెంబరు 15

మధ్యమండలం, దక్షిణ మండలంమధ్య యిక్కడి జరుగుతున్న దులీప్ ట్రోఫీక్రికెట్ మేచ్ ఫైనల్స్‌లో నేడు ఆట ముగిసే సమయానికి మధ్యమండలంరెండవఇన్నింగ్స్‌లో 138 పరుగులు చేసింది

దక్షిణమండలం మొదటి ఇన్నింగ్స్‌లో మొత్తం 348 పరుగులు సాధించింది

రెండు కొత్త రికార్డులు

న్యూఢిల్లీ, డిసెంబరు 15

నేడిక్కడిప్రారంభమైన 5 వ వై. ఎం. సి ఎ ఓపెన్ అథెలిటిక్ ఛాంపియన్స్ సందర్భంగా రెండు కొత్త రికార్డులు స్థాపించబడాయి

స్థానిక స్కూలుకు చెందిన బిందు అనే బాలిక-బాలికల షాట్‌పుట్‌లో కొత్త రికార్డు స్థాపించింది: ఆ బాలిక 8 67 మీటర్లదూరం బరువు బాల్ విసరింది

సీనియర్ బాయ్స్ పోటీలో ఓంపాల్‌సింగ్ అనే విద్యార్థి 60 44 మీటర్ల దూరం జావలిన్ విసరి రికార్డు స్థాపించాడు

తబాడీలో పల్లెర్ల మూడో హైస్కూలువిద్యార్థినులప్రతిభ

విజయవాడ, డిసెంబరు 15

కృష్ణాజిల్లా సెకండరీ స్కూళ్ళ క్రీడా సంఘం ఈసంవత్సరం తాడంకిలో ప్రప్రథమంగా నిర్వహించిన జూనియర్ బాలికల కబడీలో పల్లెర్ల మూడో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులకు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం లభించింది.

ఈ సందర్భంగా పల్లెర్ల మూడోలో వారిని సన్మానించారు.

నేషనల్ బాల్ బాడ్మింటన్‌కు రాష్ట్ర టీములు

గుడివాడ, డిసెంబరు 15

ఈ నెల 24 వ తేదీ నాయంత్రం 7 గంటలకు చీరాల మున్సిపల్ ఓపెన్ ఎర్ ఆడిటోరియంలో 1976 శరీరసౌష్టవ పోటీలు జరుగుతాయి.

ఇందులో గెల్చిన వారిని 1976 జనవరి 20 తేదీ వరకు పోటీలకు దరఖాస్తులు స్వీకరించ బడతాయి. ఇతర వివరాలకు అధ్యాపకుడు ప్రకాశాన్యమండలి, పి. పి. రోడ్డు భీమవరంకు వ్రాయవలసి వుంది.

(వి. వి.)

పంటలు పోయిన రైతులకు శిస్తు రెమిషన్‌కు విజ్ఞప్తి

నెల్లూరుజిల్లా రైతుసంఘం తీర్మానం

నెల్లూరు, డిసెంబరు 16

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం యిటీవల నెల్లూరులో శ్రీ యం. శంకరయ్య అధ్యక్షతనజరిగింది.

సమావేశ ప్రారంభాన జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి.ఎ. పద్మనాభయ్య ఇటీవల జరిగిన ప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గ సమావేశం నిర్ణయంపైనివివరించారు.

సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడ్డాయి:

ఈమధ్య కురిసిన అధిక వర్షాలవల్ల ప్రధానంగా కొస్తా తాలూకాలైన నూళ్ళూరుపేట, గూడూరు, నెల్లూరు, కోవూరులలో 10 వేల ఎకరాలకుపైగా కాళింగి, పెన్నా, పైదేరు మరిదేవ, అల్లూరువాడ పొంగి పైర్లు మునిగిపోయాయని జిల్లాలోఎక్కువభాగం పైర్లకు తెల్ల తెగులు తగిలి, పాతికవంతుకూడా పండదనిరైతులుఆందోళనచెందుతున్నారు. గనుక ప్రభుత్వం పై ప్రాంతం రైతులకు శిస్తు రెమిషన్ ప్రకటించాలని సమావేశం తీర్మానించింది అంతేగాకుండా పూర్తి సర్వే నెంబరులోని పొలము మునిగిపోయిన మేరకు శిస్తు రెమిషన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని సమావేశం కోరింది. తిరిగి సాగుబడికి అవసరమైన రుణాలు మంజూరు చేయాలని అతీర్మానంలో పేర్కొన్నారు.

గత సంవత్సరం రైతులపై విధించిన లెవీ కేసులు రద్దుచేయబడునని ప్రభుత్వం ప్రకటించినా ఇంకను రైతులకు సమస్యలు నంవత్సరంపట్ల సమావేశం ఆశ్చర్యం ప్రకటించింది.

పంటల పరిస్థితివిట్టి అర్థపంట పోయినా లెవీమండి మనహోదంభాలంకోరింది.

కరెంటు విషయంలో విధించిన అదనపు చార్జీలన్

శ్రీలంకలో తాజా రాజకీయ పరిణామాలు

కమ్యూనిస్టుమంత్రి పీటర్‌కు నేమాన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 15

గృహ నిర్మాణ సమస్యలపై జరిగిన ఆసియా మహాసభలో పాల్గొనేందుకు శ్రీలంక కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీమతి సిరిమావో బండారునాయకే నాయకత్వంలో ఐక్యసంఘటన మంత్రి వర్గంలోని సభ్యులు పీటర్‌కు నేమాన్ ఇటీవల ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయం అజయ్‌భవన్‌ను సందర్శించారు. భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులతో చర్చలు జరిపారు.

పీటర్‌కు నేమాన్ కేరళ సందర్శించి నప్పుడు కమ్యూనిస్టుపార్టీ దిన పత్రిక "జనయుగం" విలేకరి అయిన్నుఇంటర్వ్యూ చేశారు.

"జనయుగం" విలేకరి అడిగిన ప్రశ్నలు వాటికి శ్రీలంకపార్టీ నాయకులు యిచ్చిన సమాధానాలు క్రింద యిస్తున్నాం.

ప్రశ్న: ఐక్య సంఘటన ప్రభుత్వం నుండి శ్రీలంక సమసమాజ పార్టీ ఉప సంహరించుకున్న అనంతరం శ్రీలంకలో రాజకీయ పరిస్థితి ఏమిటి? ప్రభుత్వంనుండి వారువైదొలగటానికి కారణాలేమిటి?

సమాధానం: ఐక్య సంఘటననుండి, ప్రభుత్వంనుండి శ్రీలంక సమ సమాజ పార్టీ వైదొలగటానికి భౌతికమూ అంతరంగికమూ అయిన రెండు కారణాలు వున్నాయి.

ప్రపంచ ద్వంద్వం. స్థానికంగా తిష్టవేట్టబడి దారి వర్గాలలోని ఒక వర్గం ఆర్థిక మంత్రిత్వశాఖలో మార్పు కోసం పట్టుడి చేస్తున్నాయి. ఇది భౌతికమయినకారణం అంతరంగికంగా సమ సమాజపార్టీ నాయకత్వంలోని ఒక వర్గం

మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 16 అనిస్టెంత డై కడు తర్వాత మార్కెటింగ్ నేడు అందజేసిన 16-12-75 నాటి కొత్త ధరలు (క్వింటాల్‌నకు పంచి తద్వారా, పన్నులు మినహా)

ధాన్యం

	మసూరి	అక్కులు
విజయవాడ (కొత్తవి)	108.00	88.00

బియ్యం

విజయవాడ (పాతవి)	190.00	160.00

అపరాలు

కందులు	మినుములు	
విజయవాడ	146.00	185.00
రాజమండ్రి	—	—
గుంటూరు	150.00	180.00
	పెసలు	శనగలు
విజయవాడ	125.00	200.00
రాజమండ్రి	—	—
గుంటూరు	120.00	170.00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	57.00
కందాలం	232.50	525.00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	140.00	144.00
తాడేపల్లిగూడెం	—	—

ధనియాలు

విజయవాడ	500.00

పసుపు

	కొమ్ములు	దూపలు
దుగ్గిరాల	234.00	224.50
కడప	—	—

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	1800.00	1475.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	225.00	190.00

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి	పాతవి
విజయవాడ	650.00	870.00
పాలకొల్లు	—	—

బొంబాయి

బంగారం స్టాండర్డ్	
10 గ్రాములు	588
పండి (3 జి.)	1094

భవిష్యత్తు నెరపోసుకోండి!
ఉంటే
ఐదారు కొలములలో మా కంపెనీ
ప్రతినిధిగా పని చేయండి/
మీకు మేము తోడ్పడ గలం॥
వెంటనే సంప్రదించండి
ANDHRA PRADESH
SAVING & FINANCE PVT LTD.,
Post Box No-47, Rajahmundry - 533101.

రేడియో

గురువారం డిసెంబరు 18
శ 1897 మార్గశీర్ష 27

హైదరాబాదు (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00 వందే మాతరం 6.10 భక్తి రంజని - కర్నాటక కృతులు త్యాగరాజ అష్టపది: 6.50 చైతన్య రథం: 7.15 జానపద గేయాలు: 7.30 చిత్రసీమ: 8.30 అరుణాచలేశ్వర - గానం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు: 12.05 అరుణాచలేశ్వర గానం: 2.20 హిందీ పాఠం: 1.00 చిత్రసీమ - ఎగిసాధిస్తా, మేమూ మనుషులమే, మనుషులు-పిట్టబొమ్మలు: 5.30 సంస్కృత పాఠం - కేశవపంతుల నరసింహశాస్త్రి: 7.45 తన నాటి విషయం: 8.10 నాటకం 8.15 పదాలు: 8.45 జానపద గేయాలు నెల్లూరు జిల్లా పాటలు: 9.30 ప్రత్యేక నాటకం: 10.20 ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కి. హె)

6.00 వందే మాతరం. ఉషోదయం ప్రసార విశేషాలు: 6.05 భక్తి రంజని - తిరుప్పావై-పన్నెండవది, అన్నమాచార్య కీర్తనలు, పన్నెండు కీర్తనలు, పన్నెండు గీతాలు: 6.55 ప్రభోదం 7.15 జానపద గేయాలు: 7.30 సంగీత శిక్షణ (జూనియర్లకు): 8.30 మిరియాల వెంకటరంగం - నాదస్వరం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు: 12.05 కె. ఎస్. దాలుమద్రహ్మణ్యం - గానం: 1.00 చిత్ర తరంగిణి: 5.30 సంస్కృత పాఠదయం (హైదరాబాదు నుండి): 5.45 కర్ణాటక సంగీతం: 6.30 యువవాణి: 8.00 హైదరాబాదు వలె: 8.15 త్యాగరాజ కృతులు - టి. ఎస్. బాలకృష్ణశాస్త్రి - గానం. టి. ఎస్. వట్టిశన్ - సహకారి గానం 9.15 తెలుగు పదగీతం: 9.50 ప్రత్యేక నాటకం (విశాఖపట్టణం నుండి) 10.30 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

322.6 మీ. (936 కి. హె.)

ప్రసారము - I

6.00 వందేమాతరం. ఉషోదయం. మంగళధ్వని. 6.05 భక్తిరంజని. తిరుప్పావై-పన్నెండవది, మహాలక్ష్మి స్తోత్రం, అన్నమాచార్య కీర్తనల, పుష్పాంజలి భక్తిగేయాలు - తెనాలి రామకృష్ణ, కథానాయిక మొల్ల, కోడిలుపిల్ల: 7.30 నిలయ కళాకారుల వాద్యగోష్ఠి

ప్రసారము - II

12.05 మధుమంజరి- అందాలరాముడు. రంగ-మంగ. మిస్సమ్మ, రహస్యం రత్న సింధ్యాం బలిపీఠం. పెళ్ళి పెళ్ళే: 1.20 వాతావరణ సూచన, మధురిమ-ప్రేమ కానుక, వింత కాపురం, చిన్ననాటి స్నేహితులు.

(1.41 ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

8.15 మనోరంజని - శ్రోతలు కోరిన పాటలు: 8.30 రసమంజరి

మిగతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె

కడప

(333.3 మీ 900 కి. హె.)

ప్రసారము

6.00 వందే మాతరం; 6.40 సుప్రభాతాలు: 7.45 సంగీతామృతం - డి కె పట్టమ్మాళ్-గానం: 8.20 కర్ణాటకసంగీతం డి. ఉష - గోటువాద్యం.

ప్రసారము I

12.05 కర్ణాటక సంగీతం - డి. ఉష - గోటువాద్యం: 1.10 చిత్రజ్యోతి.

ప్రసారము II

5.30 కర్ణాటక సంగీతం - ఎస్ ఎస్ శ్రీనివాసన్ - వీణావు: 7.45 మధురస్మృతి (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్స్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు: ఎడిటర్: సి. రాఘవాచారి: ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్ విజయవాడ-520004.
R. No 1138/57.

తరతంత్రి నెత్తుటితో తడిచిన భూదేవిమీద
ప్రమాణం చేసి పగసాధించాలనుకుంటే!
తన భర్త, చనిపోయిన పుణ్యస్థలంలో,
ఆ సమర్థుడు చక్షిదయ్యమై తిరగటానికి
వీల్లేదని తన తల్లే కొడుకుమీద
తిరగబడితే ఏమౌతుంది.—చూడండి!

సురేష్ ప్రొడక్షన్స్
సోగ్గాడు
అక్కినేనినాగేశ్వరరావు
నిర్మాత: డి. రామానాయుడు దర్శకత్వం: కె. బాపయ్య
.... డిసెంబర్ 19 విడుదల ....
(ఉదయం ఆటతో ప్రారంభం)
ఆంధ్ర-కేసరి-నవయుగ పిక్చర్స్ విజయా సర్టిఫికెట్స్

కాంతికి....
మన్నికకు....
జ్యోతి బల్బులనే వాడండి!
Jyothi
డీలర్‌షిప్ మరియు ఇతర వివరములకు సంప్రదించండి.
జ్యోతి లాంప్స్
న్యూజియంరోడ్, విజయవాడ-2 ఫోన్ నెం. 77756
DEVI

నటనకు సరికొత్త నిర్వచనం!
జగత్‌విఖ్యాత నటుడు
పద్మశ్రీ శివాజీగణేశన్...
మహోన్నత నటన!
కళావాచస్పతి
శ్రీజగ్గయ్య
కంచుకంఠంతో...
చిత్రకళావారి
డిసెంబర్ 25 విడుదల!
ఉదయం ఆటతో...

పెద్దమనిషి
రచన: రాజశ్రీ సంగీతం: M.S. విశ్వనాథం-సత్యం
నిర్మాత: M.A. రెడ్డి * దర్శకత్వం: మాధవన్ * శ్రీఫిలిం

నోడే ప్రారంభోత్సవం! * ఉ॥గం. 10.లకు
రూపమ్స్ టెక్స్‌టైల్ షాపింగ్ సెంటర్
బీసెంటురోడ్డు * విజయవాడ-520002

షాపింగ్ - దానికదే ఒక కళ, మీకు కావలసిన వస్త్రాలకు ఒక చోటనుంచి మరొక చోటుకు తిరగ నక్కరలేదు. ఒక చుంచిచోట షాపింగ్‌వల్ల మీకు కాలం, శక్తి, డబ్బూ కలిసివస్తాయి.
రూపమ్స్ మీ వస్త్రాల అవసరాలన్నీ ఒక్కచోటనే తీర్చగలదు. దీనివల్ల ప్రయాస, విసుగూతగ్గుతాయి.
రూపమ్స్ టెక్స్‌టైల్ షాపింగ్ సెంటరు విజయవాడలో ఒకసాటిలేని విచిత్రప్రయోగం. ముద్దులు మూటకట్టే చిన్నారిపాపల ఉడుపులనుంచి, అందాలుచిందే సూటింగులు, సొగసులీనే చక్కని చీరలవరకు మీ బహుళావసరాలను తీర్చడానికి యిది ప్రవేశ పెట్టబడింది.

క్రిస్టమస్ శుభాకాంక్షలతో
డిసెంబర్ 25 విడుదల!
ఉదయం ఆటతో
రాజ్‌కపూర్ రణధీర్‌కపూర్ రేఖా ప్రేమ్‌నాథ్ & దారాసింగ్‌తో
RAJ KAPOORS DHARAM KARAM
రాజ్‌కపూర్స్
ధరమ్ కరమ్
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం రణధీర్‌కపూర్
సంగీతం R.D. బర్మన్
శ్రీఫిలింస్ విడుదల